చంద్రబాబు మోదీ భజన చేయడం శోచనీయం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్రధాని మోదీ విజనున్న నాయకుడంటూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చెక్కభజన చేయడం శోచనీయమని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ భారతదేశాన్ని అప్పులపాలు చేశారన్నారు. అప్పులపాలు చేయడమే విజనా అంటూ ప్రశ్నించారు. దేశాన్ని అమ్మకానికి పెట్టిన విజనా అన్నారు. నిత్యావసర సరుకులు, ఎరువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యునికి అందదుబాటులో లేకుండా చేయడమేనా విజన్ అంలే అని ప్రశ్నించారు. స్వార్థ ప్రయోజనాల కోంస భారత రాజ్యాంగ వ్యవస్థలను దుర్వినియోగం చేశారన్నారు. బీజేపీఈయేతర రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. అధా&ఆనికి పంగనామాలు పెట్టడం, కుచ్చుటోపి పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ప్రత్యేకహొదా, పోలవరం నిర్మాణం, కడప ఉక్కు పరిశ్రమ, దుగరాజపట్నం ఓడరేవు, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ ఇవన్నీ విభజన హామీలను విస్మరించిన మోదీని తెగపొడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. చంద్రబాబు తీరు చూస్తే మోదీ అంటే భయంగా ఉన్నట్లు ఉందన్నారు. చంద్రబాబుతో పాటు సీఎం జగన్, జనసేన అధినేత పవన్ ఇలా ప్రాంతీయపార్టీల అధినేతలందరూ మోదీకి భయపడితే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందని ఆయన ప్రశ్నించారు. ఈ నాలుగు పార్టీలు మోదీ చేతిలో కీలుబొమ్మలని కాంగ్రెస్‌పార్టీ ఏనాడో చెప్పిందన్నారు. ఇప్పటికైనా మోదీని చంద్రబాబు ప్రశంసించడం మానేస్తే ఆంధ్రప్రదేశ్‌లో మునుపటి గౌరవం దక్కుతుందన్నారు.

జనం మెచ్చేలా జగనన్న పాలన

విశాలాంధ్ర-పులివెందుల: జనం మెచ్చేలా జగనన్న పాలన ఉందని 22వ వార్డు కౌన్సిలరు లక్ష్మిభార్గవి అన్నారు. పట్టణ పరిధిలోని 22వ వార్డు పరిధిలోని మారుతీబజార్ తదితర ప్రాంతాలలో గురువారం నువ్వే మా భవిష్యత్ జగనన్న, మా నమ్మకం నువ్వే జగనన్న అన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ లక్ష్మిభార్గవి మాట్లాడుతూ సుస్థిరపాలన ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యమన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని రకాల సంక్షేమ పథకాలకు విశేష ఆదరణ లభించిందన్నారు. ప్రత్యేకించి నవరత్నాలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందన్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలంగా ఉందన్నారు. జగన్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజల ఆకాంక్ష తప్పక నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వాలంటీరు మునికుమారి, గృహసారథులు తదితరులు ఉన్నారు.

సీనియర్ పాత్రికేయులు నాగరత్నం మృతి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పసుపులేటి నాగరత్నం అకాల మరణం చెందారు. సుమారు మూడు దశాబ్దాలకు పైగా పత్రికలలో సేవలందిస్తూ వస్తున్నారు. లింగాల మండలం ఇప్పట్లకు చెందిన రత్నం వృత్తి రీత్యా పాత్రికేయులు, పేపరు డిస్ట్రిబ్యూటరీగా ఉంటూ పులివెందుల పట్టణంలో స్థిరపడ్డారు. ఆయన సతీమణి పులివెందుల ప్రజారవాణా సంస్థ డిపోలో కండక్టరుగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా ఇటీవల మూడు రోజుల క్రితం నాగరత్నం ఒక్కసారిగా అనారోగ్యానికి గురయ్యారు. దీంతో వైద్యచికిత్సం కోసం మొదట కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో మెరుగైన వైద్యకోసం బెంగళూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో మృత్యుకుహరంలోకి జారుకున్నారు. ఈ విషయం తెలిసిన పాత్రికేయులు, వివిధ రాజకీయ నాయకులు, మిత్రులు, సన్నిహితులు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. పట్టణంలో నాగరత్నం మృతదేహానికి గురువారం రాజకీయ నాయకులు, పాత్రికేయులు నివాళులు అర్పించి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. చిరకాల మిత్రుడుగా ప్రతి ఒక్కరినీ కలుపుకునిపోయే నాగరత్నం మనమధ్య లేకపోడం విచారకరమని పాత్రికేయులు అన్నారు. అలాగే సుదీర్ఘకాలం పాటు పత్రికారంగంలో పనిచేసిన రత్నం అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని వారు వెల్లడించారు. ఆయన పవిత్రాత్మకు శాంతిచేకూరాలని వారు కోరారు.

ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఏ-1 నిందితుడిగా అభియోగం ఎదుర్కొంటున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను గురువారం తెలంగాణ హైకోర్టు రద్దు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. వివేకా హత్య కేసులో ఎర్ర గంగిరెడ్డి ప్రధాన పాత్రదారిగా వ్యవహరించినట్లు సీబీఐ అధికారులు నిర్ధారించారు. ఆ మేరకు కొన్నాళ్ల పాటు ఎర్ర గంగిరెడ్డి రిమాండ్‌కు తరలించారు. అయితే సీబీఐ చార్జిషీటు వేయనికారణంగా ఎర్ర గంగిరెడ్డికి తాత్కాలిక బెయిల్ మంజూరు మంజూరైంది. చాలా కాలంపాటు ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌పై బయటకు వచ్చిన అటు హైదరాబాద్ ఇటు పులివెందులలో ఉంటున్నారు. అయితే వివేకా హత్య కేసు కీలకదశకు చేరుకున్న నేపథ్యంలో ఎర్ర గంగిరెడ్డి బయట ఉంటే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సీబీఐ అధికారులు భావించారు. ఎర్ర గంగిరెడ్డి బెయిల్ అంశంపై గురువారం టి హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వచ్చేనెల 5వ తేదీ లోపు ఎర్ర గంగిరెడ్డి సీబీఐ అధికారులకు లొంగిపోయేలా కోర్టు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది.

5శాతం రాయితీతో రూ.78లక్షలు పన్ను వసూళ్లు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నగర పంచాయతీ ఆస్తి పన్నుకు సంబందించి ఈ నెలాఖరు వరకు 5శాతం రాయితీ అమలులో ఉన్న నేపథ్యంలో పురప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. గురువారం నాటికి రూ.78.22లక్షల మేర పన్నులు వసూలైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి రూ.1.90కోట్లు వసూలు కావాల్సి ఉండగా 5శాతం రాయితీ చెల్లింపు అవకాశం ఉండడంతో రూ.78.22లక్షల వరకు వసూలైంది. మరో మూడు రోజులు 5శాతం రాయితీకి గడువు ఉన్న నేపథ్యంలో పన్నుల వసూళ్లు మరింత పెరిగే అవకాశం ఉందని పురపాలిక అధికారులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్ఓ గంగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు బాధ్యతతో పన్నులు చెల్లిస్తున్న వైనం తమకు సంతృప్తిని కలిగిస్తోందన్నారు. మిగిలిన వారు కూడా రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నుల చెల్లింపు ద్వారా పట్టణ అభివృద్ధికి తమ తోడ్పాటును అందించాలని వారు కోరారు.

ప్రజల్ని బిచ్చగాళ్లుగా చేసిన వైసిపి ప్రభుత్వం

టిడిపి సిటీ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైసీపీ ప్రభుత్వం ప్రజల్ని బిచ్చగాళ్లుగా మారుస్తోందని టీడీపీ సిటీ ఉపాధ్యక్షుడు కొండ సుబ్బయ్య పేర్కొన్నారు. నిన్న కొంతమంది వైసిపి నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన ముస్లిం మైనార్టీ వాళ్లకు వర్గాలకు చాలా మేలు చేకూర్చారని ఒక ప్రెస్ మీట్ పెట్టి మరి చెప్తున్నారని అలా మీకు చెప్పేందుకు సిగ్గుండాలన్నారు. ఎందుకనగా మొదటిగా ఎస్సీలకు 27 పథకాలు ఎత్తేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది దానిలో మొదటిది ఉన్నతి స్థితిలో గర్వంగా మేము కూడా ఫారిన్‌లో చదువుతున్నామని చెప్పుకునే అంబేద్కర్ విదేశీ విద్య అనేది లేకుండా చేసిన ఘనత జగన్‌దే, ఎంతోమంది ఎస్సీలు తాము ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మేము కూడా ఒక ఇండస్ట్రిలిస్టు అని చెప్పుకోలేని స్థితికి తీసుకువచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూలు ద్వారా చంద్రబాబు పుణ్యమా అని మా పిల్లలు కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నారు ఇప్పుడు ఆ మాట చెప్పుకోలేని ఘనతతో పాటు మెరుగైన కోచింగ్ ఐఏఎస్ ఐపీఎస్ కోసం అంబేద్కర్ స్టడీ సర్కిల్ అనే ఒక స్కీమ్ ఉండేది అది కూడా లేకుండా చేసిన ఘనత కూడా జగన్‌దేనని దళితులకు మూడు ఎకరాలు పొలంతో మేము కూడా భూస్వాములము అని చెప్పుకునేవారని ఇలా చెప్పుకుంటూ పోతుంటే రోజులు సరిపడవన్నారు. గతంలో కులవృత్తి చేసుకునే వారికి ఉచితంగా పనిముట్లు ఇచ్చి వారిని గౌరవించేవారు బీసీ సబ్ ప్లాన్ ద్వారా పరిశ్రమలు పెట్టుకుంటే రుణాలుఇచ్చేవారు. ఈ వర్గాలన్నీ ఐదు రూపాయలకే అందరూ అన్నం తినే అన్న క్యాంటీన్ తీసివేశారు. కాపులో బీదవారికి కూడా కాపు కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇచ్చేవారు పేద బ్రాహ్మణులు కూడా బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు ఇచ్చేవారు వారిని ఉన్నత స్థితికి తీసుకురావాలని చంద్రబాబు నాయుడు ఎప్పుడు తపనబడేవారు ఇప్పుడు జగన్మోహన్ అలా కాకుండా వాళ్లకేదో చిల్లర డబ్బులు వాళ్ళ ముఖాన కొట్టి నిత్యవసర వస్తువులు ఇష్టం వచ్చినట్టు రేట్లు పెంచి ప్రభుత్వ వనరులన్నీ వారి మనుషులు దోచుకొని రాష్ట్రంలో అన్ని వర్గాల వాళ్లను బిక్షగాళ్లను చేసి రాష్ట్రాన్ని అప్పుల వలయంలో బంధించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు నాదెళ్ల దస్తగిరి, తెలుగు యువత నారా అధ్యక్షులు మేకల వెంకటేశు యాదవ్, డివిజన్ ఇన్చార్జులు బండి జయ శేఖర్, కొండ్రెడ్డి, జనార్ధన్ రెడ్డి, గాజులపల్లె రాఘవ పాల్గొన్నారు.

వివేకా హత్య కేసులో సీబీఐ తీరు ప్రజలకు తెలియాలి

తనను ఇరికించేందుకు సీబీఐ కుట్ర -అన్ని విషయాలు నిగ్గుతేల్చాల్సిందే -వీడియో విడుదల చేసిన అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ మంత్రి వివేకా హత్య కేసులో వ్యవహరిస్తున్న సీబీఐ తీరు ప్రజలకు తెలియాలి, అలాగే ఈ కేసులో నన్ను ఇరికించేందుకు సీబీఐ కుట్ర పన్నింది, అన్ని విషయాలపై నిగ్గ తేలాల్సిందేనంటూ గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి వీడియోను విడుదల చేశారు. ఆ వివరాలిలావున్నాయి. వివేకా హత్య జరిగిన రోజు అక్కడ హత్యా స్థలంలో లభించిన లెటరును సీబీఐ ఫోకస్ చేయలేదు. సీబీఐ అధికారి రామ్‌సింగ్ ఎవరిని కాపాడుతున్నారో స్పష్టతలేదు, వివేకా లెటరుపై సీబీఐ ఎందుకు ఫోకస్ చేయలేదో బహిర్గతం చేయాల్సి ఉంది. హత్య జరిగిన రోజు తాను బయటకు వెళ్తున్న సమయంలో పట్టణ శివార్లలోని రింగ్‌రోడ్డు వద్దకు వెళ్లే సరికి తనకు ఫోన్ కాల్ వచ్చింది. అప్పుడు వివేకా మరణించినట్లు ఆయన బావమరది నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డి ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆ సమయంలో వివేకా మృతిపై ఏమైనా అనుమానాలు న్నాయా అంటూ వివేకా పీఏ కృష్ణారెడ్డిని ప్రశ్నించాను. అనుమానాలు లేవనే కృష్ణారెడ్డి సమాధానమిచ్చారు. తాము హత్యా సంఘటనా ప్రదేశానికి వెళ్లక ముందే అక్కడ లభించిన లెటరు, సెల్‌ఫోన్‌ను దాచిపెట్టమని హైదరాబాద్ నుంచి సునీత భర్త రాజశేఖర్‌రెడ్డి ఆదేశించారు. ఆ లెటరులో డ్రైవర్ ప్రసాద్‌ను వదలిపెట్టవద్దని సారాంశం ఉంది. హత్య అని తేల్చే ఆధారమైన లేఖను ఎలా దాచిపెడతారు. లెటరు దాచిపెట్టమని నేనే చెప్పానని పోలీసులకు సునీత ఎందు చెప్పలేదో తెలియాల్సి ఉంది. చనిపోయిన వ్యక్తి గురించి మాట్లాకూడదని ఎన్ని విమర్శలు వచ్చినా తాను మౌనంగానే ఉన్నా, హత్య విషయం వివేకా కుటుంబానికి తెలిసినా చాలా సేపటి వరకు మౌనంగానే ఉన్నారు. హత్య తర్వాత కూడా పోలీసులకు ఎందుకు తెలియజేయలేదు. వివేకా చనిపోయారు. చాలా బ్లడ్ ఉందని మాత్రమే తాను సీబీఐ అధికారులకు చెప్పాను. సీబీఐ తీరు ప్రజలకు తెలియాలి. హత్య తర్వాత వివేకా కుటుంబం మౌనంగా ఉండటం, పోలీసులకు చెప్పకపోవడం వెనుక అనుమానాలున్నాయి. ఆ కోణంలో సీబీఐ అధికారులు ఎందుకు దర్యాప్తు చేపట్టలేదు. తనను ఇరికించేందుకే సీబీఐ కుట్ర పన్నింది. ఈ కేసులో అన్ని విషయాలు నిగ్గ తేలాల్సిన అవసరం ఉంది.

గ్యాస్ ధర 500 రూపాయలకే ఇవ్వాలి: ఏపీ మహిళా సమాఖ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ మహిళా సమాఖ్య కడప జిల్లా ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో గ్యాస్ బండ 500 రూపాయలకే ఇవ్వాలని హొచ్‌మిన్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సి.బషీరున్నిసా మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య ప్రజల రక్తాన్ని పీలుస్తున్నాయన్నారు. పేద ప్రజలను దోచి ఆదాని, అంబానీ లాంటి బడా బాబులకు దోచిపెడుతున్నారన్నారు. గ్యాస్ ధర 398 రూపాయలకు ఉండేది ఇప్పుడు మోడీ, జగన్ వచ్చేసరికి 1200 రూపాయలు పెరిగిందన్నారు. రాజస్థాన్లో గ్యాస్ ధర 500 రూపాయలకే ఉంది. ఏపీలో కూడా 500 రూపాయలకు ఇవ్వకపోతే మోడీ, జగన్ ప్రభుత్వాలకు నూకలు చెల్లుతాయన్నారు. ఐద్వా నగర కార్యదర్శి జమీల మాట్లాడుతూ 500 రూపాయలకు ఇవ్వకపోతే పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. టిడిపి మహిళా నాయకురాలు ప్రణావతి, పార్వతిలు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వము ఎరవేసి దొంకనులాగే ప్రయత్నంలో ఉందన్నారు. నవరత్నాల ఆశ చూపి అందరికీ వాతలు పెడుతున్నారన్నారు. గ్యాస్ ధర 398 రూపాయల నుండి 1200 రూపాయల వరకు పెంచి ఆడవారి సహనాన్ని పరీక్షిస్తున్నారన్నారు. ఈ సమావేశములో సిద్ధారెడ్డి, నగర్ ఏరియా కార్యదర్శి బిబి, మధ్యాహ్న భోజనం నాయకురాలు మేరీ, ఐద్వా నాయకురాలు శంషాద్, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఐసిడిసి అధికారి పై చర్యలు తీసుకోవాలి

ఏఐటియూసి డిమాండ్

విశాలాంధ్ర- కమలాపురం : అంగన్వాడి వర్కర్ హెల్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాహసిల్దార్ నారాయణరెడ్డికి ఏఐటీయూసీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్రం గౌరవ అధ్యక్షురాలు ఎస్.మంజుల మాట్లాడుతూ కమలాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఎర్రగుంట్ల మండలం చిలంకూరు సెక్టార్లో మాలెపాడు గ్రామంలో రెండవ అంగన్వాడి కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తూ పదవి విరమణ చేయడం జరిగింది. అక్కడ పోస్టు ఖాళీ ఏర్పడింది. ఖాళీగా ఉన్న కార్యకర్త పోస్టును సీనియార్టీ ప్రకారం హెల్పర్‌కు కార్యకర్తగా ప్రమోషన్ కల్పించాలి అని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయి. కానీ అలా కల్పించకుండా కమలాపురం ఐసిడిసి అధికారులు మరియు సిబ్బంది అర్హత లేని సర్వీస్ లేని హెల్పర్‌కు వారి దగ్గర డబ్బులు తీసుకొని కార్యకర్తగా ప్రమోషన్ కల్పిస్తున్నారు. సీనియార్టీ ప్రకారం ప్రమోషన్ కల్పించకుండా వారి ఇష్టానుసారంగా అర్హత లేని హెల్పర్లకు ప్రమోషన్ కల్పిస్తున్నారు. ఇలా చేయడం వలన అర్హత కలిగి సీనియార్టీ హెల్పర్లు నష్టపోతున్నారు. కాబట్టి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న కమలాపురం ఐసిడిసి అధికారులపైన ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని. ఏపీ అంగన్వాడి హెల్పర్స్ అసోసియేషన్ గా డిమాండ్ చేస్తున్నామని లేనిపక్షంలో దీనిపైన జిల్లా వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రాణి. పద్మజ, రమణమ్మ. యశోద. నరసమ్మ. పార్వతమ్మ. విశ్వనాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతం కోసం బూత్ స్వశక్తికరణ అభయాన్

రాజంపేట అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి రామ జగదీష్

విశాలాంధ్ర-సిద్దవటం : బీజేపీ బలోపేతం కోసం బూత్ స్వశక్తికరణ అభయాన్ ను నిర్వహిస్తున్నట్లు రాజంపేట అసెంబ్లీ బీజేపీ ఇంచార్జి రామ జగదీష్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటంలో గురువారం బీజేపీ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై బూత్ కమిటీల నిర్మాణము సంస్థాగత వ్యవహారాలపై చర్చించారు. మన రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతొందన్నారు. రాష్ట్రంలో పేట్రేగుతున్న జగన్ ప్రభుత్వ దమన కాండపై భారతీయ జనతా పార్టీ మాత్రమే ఎదురెడ్డి నిలపడగలరని మిగిలిన రెండు పార్టీలు కుటుంబ పార్టీల నేపథ్యంలో భారతీయ జనతా క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల ముందు ఆ రెండు పార్టీలు దిగదుడుపు అని తెలియజేశారు. రాష్ట్రంలో ఇసుకపై, భూ కబ్జాలపై ప్రశ్నిస్తే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, అప్పటి టీడీపీకి ప్రస్తుత వైసీపీకి పెద్ద తేడా లేదన్నారు. త్వరలో ప్రజా సమస్యలపై బీజేపీ ఛార్జ్ షీట్ కార్యక్రమం ద్వారా పోరాటం చేస్తుందని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారన్నారు.

ఘనంగా ప్రారంభమైన బ్రహ్మంగారి ఉత్సవాలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయం నందు ఆరాధన గురుపూజ మహోత్సవాలు సందర్భంగా ఉదయం 5గంటలకు శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం, నామసంకీర్తనం, 8గంటలకు అభిషేకం, సహస్ర నామార్చన, రాత్రి 7గంటలకు శేషవాహనోత్సవం-తాత్కాలిక ఉభయదాతలు శ్రీ పేర్ల వెంటక బ్రహ్మానందరెడ్డి(ప్రొద్దుటూరు), రెండవ ఉభయదాతలు చేవూరి వీరబ్రహ్మాచారి గారి జ్ఞాపకార్థం వీరి కుమారుడు చేవూరి నరసింహాచారి(క్రోసూరు, గుంటూరు జిల్లా)లు నిర్వహించారు. ఫిట్‌పర్సన్ శంకర్‌బాలాజీ పర్యవేక్షణలో ఆలయ మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో ప్రత్యేక వసతులను ఏర్పాటుచేశారు.

రాష్ట్రంలో ముస్లింలకు వైసీపీ ప్రభుత్వం పెద్దపీట

ఉపముఖ్యమంత్రి అంజద్‌బాష

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాష అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలకు ఒక్క అవకాశం కూడా ఇవ్వలేదని అటువంటి చంద్రబాబు ఈ మధ్యకాలంలో మైనార్టీలపై ప్రేమ ఒలకబోస్తున్నట్లు నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఊసరవెల్లి మాటలు ఏ ముస్లిం నమ్మరని అన్నారు. చంద్రబాబు మైనార్టీలను మభ్యపెట్టేందుకు ఎన్నికల ఎత్తుగడ కోసం అలా మాట్లాడుతున్నారని తెలిపారు. చంద్రబాబు పరిపాలించిన 14ఏళ్లలో మైనార్టీలు గుర్తుకు రాలేదా అని ఆ సమయంలో మైనార్టీల కార్యాచరణ రూపొందించలేదేనని ప్రశ్నించారు. రాష్ట్రంలో మైనార్టీలు మీ మాటలు నమ్మరని ఆరోపించారు. మభ్యపెట్టే విధంగా ముస్లింల కోసం ప్రత్యేక చట్టాలు తీసుకువస్తామని నమ్మబలుకుతున్నారని వీటిని ఏ ముస్లిం నమ్మరని తెలిపారు. 2004లో ఓడిపోయిన తరువాత కనువిప్పు కలిగిందన్నారు. నన్ను క్షమించండి అని క్షమాపణ చెప్పింది మరిచిపోయారా అని ప్రశ్నించారు. 2014లో బీజేపీతో జతకట్టి అధికారంలోకి వచ్చిన నీవు ఎలాంటి ఎత్తుగడలు వేశావో ప్రజలకు తెలుసన్నారు. సొంత బావమరిది కోసం మైనార్టీ స్థావరమైన అబ్దుల్ గనిని పక్కనపెట్టి మీ బావమరిది బాలకృష్ణను గెలిపించుకున్న సంగతి అందరికీ తెలుసన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇస్తే కట్టుబడి ఉంటారని దానికి నిదర్శనం కడప టిక్కెట్ తన సొంత మేనమామ అడిగినప్పటికీ నా ఊపిరి ఉన్నంత వరకు మైనార్టీలకే ఇస్తామని చెప్పిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టిన సంక్షేమ పథకాలను కాపీ కొట్టి వారి రాష్ట్రాలలో అమలు చేసుకునేందుకు చూస్తున్నారని అదే జగన్ మోహన్‌రెడ్డి గొప్పతనమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గతంలో రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలను గుర్తించి వారికి నాలుగుశాతం రిజర్వేషన్ ఫీజురియంబర్స్‌మెంట్ ఇచ్చిన ఘనత వారికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రచార కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, నగర అధ్యక్షులు సుబ్బారెడ్డి, సుబాన్‌బాష, షఫీ, బంగారు నాగయ్య యాదవ్, బాలకృష్ణారెడ్డి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

అఖిలపక్షం ఆధ్వర్యంలో నీటి కోసం నిరసన

విశాలాంధ్ర-కొండాపురం: మండలంలోని గండికోట ప్రాజెక్టు ముంపు గ్రామమైన కొండాపురం వారికి శివసాయి స్కూల్ వెనుక భాగంలో 120కుటుంబాలకు ప్రభుత్వం పునరావాసా కాలనీ ఏర్పాటుచేసింది. అక్కడ మౌళిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ, ఏఐటీయూసీ, రైతుసంఘం ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ కాలనీలో ఇళ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత్వం ఇంటి స్థలం మరియు మౌళిక వసతుల కోసం పునరావాసా ప్యాకేజీ రూ.3లక్షలు తగ్గించి ఇచ్చారు. కాలనీలో నీటి సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ 3బోర్ పాయింట్ ఉన్న గత కొన్ని రోజులుగా 2బోర్‌ల మోటార్‌లు చెడిపోయిన రిపేర్ చేయించేవారు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఉన్న ఒక్క బోరులో కూడ వేసవికాలం కావడంతో నీటి లభ్యత తగ్గిపోయింది. వెంటనే అధికారులు స్పందించి మోటార్స్ రిపేర్ చేయించాలని, ఇంకా కొన్ని కొత్త బోర్లు వేసి కాలనీ వాసులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. లేని ఎడల పెద్దఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్‌బాష, సీపీఐ మండల కార్యదర్శి మనోహర్‌బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్‌రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు, ఏఐటీయూసీ సభ్యులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పుష్పగిరి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - వల్లూరు : పవిత్ర పుణ్యక్షేత్రం దక్షిణ కాశి పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ కామాక్షి వైద్యనాథేశ్వర స్వామి , శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి త్రిశూలం సుదర్శన చక్రానికి పినాకి నదిలో వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. స్వామివారి చక్రస్నానం అనంతరం భక్తులు నదిలో స్నానాలు ఆచరించారు. అనంతరం పుష్పగిరి చెన్నకేశవ స్వామి ఆలయం నందు గజస్థంభం నందు గజారోహణ పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారిని దర్శనం చేసుకోవడం జరిగింది.

ఐసీఎల్ ఆస్తిపన్ను చెల్లింపు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ (ఐసీఎల్) పరిశ్రమ తమ ఆస్తి పన్నులకు సంబంధించి గురువారం రూ.35,02,800 చెక్కును మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్‌కు అందజేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఐసీఎల్ ఈ మొత్తాన్ని చెల్లించింది. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధి నాగిరెడ్డి, మున్సిపల్ ఆర్ఓ గంగిరెడ్డి పాల్గొన్నారు.

భాగవత పారాయణం ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురంలో గురువారం భాగవత పారాయణం ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియా ఇన్‌చార్జి యాగంటి బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ లోక కల్యాణం కోసం భాగవత సప్తాహం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవరచుకోవాలనేదే మన పురాణాలు, ఇతిహాసాలు చెబుతున్నాయన్నారు. మనిషికి భక్తిమార్గమే మోక్షమార్గమన్నారు. భాగవత పారాయణం వల్ల అంతా మేలు జరుగుతుందని ప్రజల విశ్వాసమన్నారు. యోగ, వ్యాయామంతో పాటు భక్తిపారవశ్యమైన భాగవత పఠనం కూడా వినాలని ఆయన కోరారు.

రక్తనిధి మెడికల్ ఆఫీసరుగా శుభశ్రీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతీయ ఆసుపత్రి పరిధిలోని రక్తనిధి మెడికల్ ఆఫీసరుగా డాక్టరు శుభశ్రీ నియమితులయ్యారు. ఆ మేరకు ఆమె గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మాట్లాడుతూ రక్తనిధిలో రక్తనిల్వల కొరత లేకుండా చూస్తామన్నారు. రక్తదానంపై ఎలాంటి అవగాహనా కార్యక్రమాలు చేపడతామన్నారు. అలాగే రక్తం అందుబాటులో ఉండేందుకు తగిన ప్రణాళికలను చేపడతామన్నారు. ప్రజలు కూడా సహకరించాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

గవర్నర్ రాక సందర్బంగా కాన్వాయ్ రిహార్సల్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఈ నెల 28వ తేదీన ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ సీతారామ లక్ష్మణులను దర్శించుకునేందుకు దేవాలయానికి వస్తున్న సందర్భంగా గురువారం సాయంత్రం వైయస్సార్ జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ కేకేఎన్ అన్బురాజన్ గవర్నర్ కాన్వాయ్ రిహార్సల్ నిర్వహించారు. ప్రొద్దుటూరు ఏఎస్పి ప్రేరణ కుమార్, కడప డిఎస్పి వెంకట శివారెడ్డి, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణారావు, ఒంటిమిట్ట సీఐ పురుషోత్తం రాజు, బద్వేల్ రూరల్ సీఐ హనుమంతు నాయక్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

నాగబాబును కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-సిద్దవటం : రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కొణిదెల నాగబాబును గురువారం ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గ స్థాయిలో జనసేన పార్టీ క్రియాశీలక పాత్ర పోషించే విధంగా అంకితభావంతో పార్టీ కోసం కృషి చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సూచించారన్నారు. రాజంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ సిద్ధాంతాల కోసం పవన్ కళ్యాణ్ ఆశయాలతో రోజురోజుకీ పార్టీ బలపడుతుందన్నారు. జనసేన పార్టీలోకి ఇతర పార్టీ నుండి వలసలు ప్రారంభమవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు అతికారి దినేష్, సిద్దవటం గ్రామపంచాయతీ పాలక మాజీ సభ్యులు మోడెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-వల్లూరు : వల్లూరు మండలం గంగాయపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్‌లో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ బి.సాయిలత బైపీసీ 1000 / 912, వై.గౌతమ్ ఎంపీసీ 1000 /844, ఎం. హర్షిత ఎంపీసీ 1000/837, జూనియర్ ఇంటర్ బి పూజ 470/ 394, సి.అనూష సీఈసీ 500/440 మార్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలల్లో పులివెందులకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-పులివెందుల: ఇంటర్ ఫలితాలల్లో పులివెందుల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం లభించింది. ప్రభుత్వం గురువారం విడుదల చేసిన ఫలితాలల్లో బాలికలు సత్తా చాటారు. ఈ సందర్భంగా స్థానిక బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో అభినందన ఏర్పాటు చేసి మెరుగైన ఫలితాలను సాధంచిన విద్యార్థినిలను ఆయన అభినందించారు. ఆ మేరకు స్నేహితఅమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యాసంవ్సరం ప్రారంభం నుంచి విద్యార్తుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామన్నారు. విద్యార్థుల తల్లిదంద్రుల సహకారం, అధ్యాపకుల ప్రోత్సాహంతో మంచి ఫలితాల సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు.మున్ముందు ఇలాంటి మంచి ఫలితాలను మరెన్నో సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం గణేష్, రామసుబ్బయ్య, నాగేంద్రమ్మ, ఆలయ్య, దస్తగిరి, జయశ్రీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె దేవీ జూనియర్ కళాశాలలో...

వేంపల్లె పంచాయతీ పరిధిలో దేవీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో ఆశించిన ఫలితాలను సాధించినట్లు కరస్పాండెంటు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం ఫలితాలల్లో ఎంపీసీ గ్రూపు నందు మహ్మద్‌పాజిల్ 957మార్కులు, నందిని 919 మార్కులు, అలాగే సీఈసీ నందు అన్వర్ 908 మార్కులు, బైపీసీ నందు లక్ష్మిప్రసన్న 876 మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో చంద్రిక 430 మార్కులు, తహాశీన్ 405 మార్కులు, బైపీసీ గ్రూపు నందు అయేషా 396 మార్కులు సాధించినల్లు ఆయన వెల్లడించారు. ఇంటర్‌లో విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఆయన అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో అధ్యాపకులు చిన్నకుళ్లాయప్ప, అల్లాబకాస్;రజాక్, రజేష్, రవి, నాగేశ్వరరెడ్డి, తదితరులు ఉన్నారు.

రంగస్వామితో జగన్నాథ్ భేటీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మైదుకూరు మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రంగస్వామిని ఎర్రగుంట్ల మున్సిపల్ కమీషనర్ పగడాల జగన్నాథ్, ఆర్‌ఓ గంగిరెడ్డి గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో రంగస్వామి ఇక్కడి పురపాలికలో కమీషనర్‌గా విధులు నిర్వహించి అనంతరం ప్రొద్దుటూరు పురపాలిక అసిస్టెంట్ కమీషనర్‌గా బదిలీపై వెళ్లడం జరిగింది. తాజాగా ఆయనను మైదుకూరు కమీషనర్‌గా నియమించారు.ఈ నేపథ్యంలో ఎర్రగుంట్ల అధికారులు మైదుకూరుకు వెళ్లి రంగస్వామితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పురపాలికల్లోని అభివృద్ధి పనులకు సంబంధించి వారి మధ్య చర్చజరిగినట్లు సమాచారం.

అంగన్‌వాడీ వార్షికోత్సవంలో కమీషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని వైఎస్ఆర్ ఆడిటోరియంలో అంగన్‌వాడీ స్కూల్ పిల్లల వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక కమీషనర్ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. అందులో భాగంగా అంగన్‌వాడీ వారు ఏర్పాటు చేసిన ప్రీ స్కూల్ లర్నింగ్ కిడ్స్ మరియు వేస్ట్‌తో తయారు చేసినటువంటి పరికరాలను పరిశీలించారు. ముఖ్యంగా స్టాల్స్ నందు అంగన్‌వాడీలో ఇచ్చే బాలామృతం, గుగ్గుళ్లతో తయారు చేసిన పదార్థాలను స్టాల్స్ నందు పరిశీలించారు. అనంతరం ఆడిటోరియం నందు చిన్నారులు ప్రదర్శించిన నాటకం నృత్య ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లలందరూ కూడా చాలా చక్కగా వారి ప్రతిభను కనబరిచారని, అదేవిధంగా నృత్య ప్రదర్శనలో చక్కగా ప్రదర్శించారని చిన్నారులను అభినందించారు. ప్రీస్కూల్ పూర్తి చేసుకున్న పిల్లలకి అభినందనలు తెలుపుతూ వారిని చక్కగా తీర్చిదిద్దిన మొదటి గురువులు అంగన్వాడి టీచర్లు, ఆయాలు అని చెప్పి వారికి కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడీల పునాదులు అవ్వాలని అంగనవాడీ ఉపాధ్యాయులకు సూచించారు. ప్రీస్కూల్ పూర్తి చేసుకున్న పిల్లలకు సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.

శ్రీకోదండరామస్వామిని దర్శించుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ సీతారామ లక్ష్మణుల స్వాముల వారిని దర్శనం చేసుకునేందుకు గాను 28వ తేదీన ఒంటిమిట్టకు వస్తున్న సందర్భంగా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఒంటిమిట్టకు వచ్చి టీటీడీ గెస్ట్ హౌస్ దగ్గర, టెంపుల్ దగ్గర ఏర్పాట్ల గురించి టీడీపీ అధికారులతో మాట్లాడి శ్రీ సీతారామ లక్ష్మణుల వారిని దర్శనం చేసుకున్నారు. కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, కడప ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, ఒంటిమిట్ట తాసిల్దార్ శ్రీనివాసులురెడ్డి, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయుడు, టెంపుల్ సూపర్డెంట్ వెంకటేశయ్య, ఒంటిమిట్ట హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు పాల్గొన్నారు.

విజ్ఞానం, వినోదం కోసం పర్యాటక ప్రాంతం సందర్శన

ఎడ్యుకేషన్ టూర్ లో ఎంపీపీ స్కూల్ విద్యార్థులు

విశాలాంధ్ర-సిద్ధవటం : విజ్ఞానం, వినోదం కోసం పర్యాటక ప్రాంతం సందర్శన ఎంతో అనుభూతి ఇచ్చిందని ఎడ్యుకేషన్ టూర్‌లో ఎంపీపీ స్కూల్ విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండలకేంద్రమైన సిద్ధవటం దిగువపేటలోని ఎంపీపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను ఎంఈఓ శంకరయ్య అనుమతితో ఉపాధ్యాయులు గురువారం ఎడ్యుకేషన్ టూర్ ను నిర్వహించారు. ఎంపీపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను, టీచర్లు అంజనమ్మ, ప్రసన్న, నీలి శ్రీనివాసరావులు ఎడ్యుకేషన్ టూర్ కోసం సిద్ధవటం కోట, సిద్ధవటం పెన్నానది, పరిసర ప్రాంతాలలో విద్యార్థులను తీసుకువెళ్లి అక్కడి వింతలు విశేషాలు విద్యార్థులకు వివరించారు. దిగువపేట ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఎడ్యుకేషన్ టూర్ కు టీచర్లు తీసుకువెళ్లడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఎడ్యుకేషన్ టూర్ లు వినోదాన్ని, విజ్ఞానాన్ని ఇస్తాయని, ఈ టూర్ మాకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థులు సంతోషించారు.

ఘనంగా శ్రీ శ్రీ శ్రీ భగీరథ మహర్షి జయంతి:కలెక్టర్

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : పట్టుదలకు త్యాగానికి మారుపేరు భగీరథ మహర్షి అని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతిని కలెక్టరేట్ లోని స్పందన హాలులో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, డిఆర్వో గంగాధర్ గౌడ్‌లతో కలసి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఎవరైనా కష్టపడి పట్టుదలతో అనుకున్నది సాధిస్తే వారిని భగీరథునితో పోలుస్తారని, కఠోర శ్రమ చేసి దేన్నైనా సాధిస్తే భగీరథ ప్రయత్నం చేశాడని కొనియాడుతారన్నారు. లక్ష్య నిర్దేశంతో చేసే ఏ ప్రయత్నంలోనైనా విజయాన్ని సాధించవచ్చని భగీరథ మహర్షి నిరూపించారన్నారు. పురాణాల ప్రకారం నీటిని దివి నుంచి భువికి తెచ్చిన మహనీయుడు భగీరథ మహర్షి అని అన్నారు. ఆయన్ను స్మరించుకోవడం, జయంతి వేడుకలు జరుపుకోవడం అందరికి ఆనందదాయకమన్నారు. ముందుగా ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి.. భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, ఎస్‌సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, కలెక్టరేట్ ఏ ఓ విజయ్ కుమార్, సగర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీధర్, కడప జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు వీర మోహన్, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు నీలం బాలగంగాధర్ తిలక్, సగర సంఘం కోశాధికారి విశ్వప్రసాద్, మార్కెట్ కమిటీ మెంబర్ వెంకటసుబ్బయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఇళ్లను క్రమబద్ధీకరణ చేయాలి:సిపిఐ

విశాలాంధ్ర-బద్వేల్ : బద్వేల్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్‌లో నివాసం ఉంటున్న పేదల ఇళ్లను క్రమబద్ధీకరణ చేయాలని, అదేవిధంగా 954, 957/2 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ, పబ్లిక్ పర్పస్ స్థలాలలో నిర్మాణాలు చేపడుతున్న గోపవరం తాసిల్దార్ దామోదర్ రెడ్డి పట్టించుకోకపోవడం సరికాదని తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని సీపీఐ బద్వేలు పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల పైబడి అనేక ఆటుపోట్లు అవాంతరాలు ఎదుర్కొని కాపురం చేస్తున్న భగత్ సింగ్ నగర్ ప్రజలకు అనేకమార్లు పట్టాలు ఇవ్వాలని అధికార చుట్టూ తిరిగిన పట్టించుకున్న పాపాన పోలేదని మూడు రోజుల క్రితం బద్వేల్ ఆర్డీవో పేదల స్థలాలను క్రమబద్ధీకరిస్తామని చెప్పడం హర్షించదగ్గ విషయమన్నారు. 8ఏళ్లుగా కాపురం ఉంటున్న భగత్‌సింగ్ నగర్‌ను కూడా ఆ జాబితాలో చేర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. పేదవాడు రెండు సెంట్లు ఇంటి స్థలం ఆక్రమిస్తే వాటిని తొలగిస్తామని అంటున్నారే మరి బద్వేల్ పట్టణంలో ప్రభుత్వ బంజరు భూములు, ప్రజా అవసరాల కోసం ఏర్పాటు చేసుకున్న (పబ్లిక్ పర్పస్) స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారుల నుండి గోపవరం తాహసిల్దార్ లక్షల రూపాయలు ముడుపులు తీసుకొని వారి బంధువులు కడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపడం లేదని ఏకంగా పబ్లిక్ పర్పస్ స్థలాన్ని 44 లక్షల రూపాయలకు అమ్ముకుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని ఈ విషయంపై ఇప్పటికే కడప జిల్లా జాయింట్ కలెక్టర్‌ని కలవడం జరిగింది అని తక్షణమే సర్వేనెంబర్ 954 957/2 నిర్మాణాలను కూల్చివేయాలని లేకుంటే అవినీతి గోపవరం తాసిల్దార్ సస్పెండ్ చేయాలని అన్ని మండలాలలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి చంద్రమోహన్ రాజు, పట్టణ కార్యదర్శిబాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ, జీవిల్ నరసింహ, పెంచలయ్య, పడిగ వెంకటరమణ, ఇమ్మానియేల్ నాయకులు కే బాబు, ఆర్.శ్రీనివాసులు, నాగ సుబ్బయ్య, కాకిముల సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, మునిరత్నం ముర లక్ష్మమ్మ, ఏసన్న, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రభంజనం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల : ఇంటర్ ఉత్తమ ఫలితాలలో విజయఢంకా మోగించినదని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గుర్రం పల్లపనాయుడు, కళాశాల ప్రిన్సిపల్ గుర్రాల బాల వెంకటరెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపీసీ విభాగంలో మా విద్యార్థులు ఎస్.నవీన జ్యోతి, కె.యశ్విత 974, 973 మార్కులతో మండల స్థాయి ప్రథమస్థానాన్ని సాధించారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఎంపీసీ విభాగంలో 977, 977, 972 మార్కులతో వై.సునంద, ఎస్.కె.సుబాన్‌బాషు, ఆర్.శ్రీహరి ఉత్తమ స్థానాన్ని సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 458, 431 మార్కులతో ఎంపీసీ విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించారని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్లు అభినందనలు తెలిపారు.

పీవీఎస్ఆర్ఎం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తీర్ణత

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని పివిఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలకు చెందిన ద్వితీయ సంవత్సరానికి చెందిన విద్యార్థులు మొదటి స్థానంలో మంచి మార్కులతో నిలిచారు.సుహా ఎంపీసీ 925/1000, ఫర్హాన ఎంపీసీ 925/1000, సారా బైపీసీ 901/1000 ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సర విద్యార్థినిలు అమృత ఎంపీసీ 421/470, మున్ని, బైపీసీ 415/440 కళాశాల విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సంపాదించడం పట్ల ఆ కళాశాల కరస్పాండెంట్ రాజగోపాల్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో పైతరగతి చేరువయ్యే విద్యార్థులు ఇలాంటి ఉత్తీర్ణత కూడిన మార్పులు సాధించాలని ఆయన ఆక్షేపించారు. అంతకుముందే కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ రమణారెడ్డి అధ్యాపక బృందం విద్యార్థులను అభినందనలు తెలిపారు.

రవాణా లక్ష్యం రూ.296.05కోట్లు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ప్రభుత్వానికి రవాణా శాఖ ద్వారా 2023-24 లక్ష్యానికి గాను జిల్లాకు సంబంధించి రూ.296.05కోట్లు లక్ష్యాన్ని నిర్దేశించినట్లు ఉప రవాణాశాఖ కమీషనర్ ఇ.మీరాప్రసాద్ వెల్లడించారు. ఈ త్రైమాసిక సంవత్సరంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి కలిసికట్టుగా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. గురువారం కమీషనర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం త్రైమాసిక పన్నుల ద్వారా రూ.79.07కోట్లు, జీవితపన్నుల ద్వారా రూ.176.64కోట్లను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఫీజుల ద్వారా రూ.23.15కోట్లు, తనిఖీల ద్వారా రూ.11.97కోట్లు, రాబడుతామన్నారు. వీటితో పాటు యూజర్ ఛార్జీల ద్వారా రూ.5.22కోట్లు కలుసుకొని మొత్తాన్ని నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమిస్తామన్నారు. గత సంవత్సరంలో ఇచ్చిన రూ.216.41కోట్లు లక్ష్యాన్ని సాధించామని ఆయన వెల్లడించారు. గత సంవత్సరానికి సంబంధించి లైఫ్ ట్యాక్స్ ద్వారా రూ.51.46కోట్లు వసూలైందని రూ.128.31కోట్లు ఫీజుల ద్వారా ఆదాయం వచ్చిందన్నారు. అదే విధంగా తనిఖీల ద్వారా రూ.20.96కోట్లు, యూజర్ ఛార్జీల ద్వారా రూ.10.59కోట్లు వసూలైందని ఈ మొత్తాన్ని ప్రభుత్వం నిర్దేశించిన విధంగా వసూలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడానికి సిబ్బందితో కలిసి కృషి చేస్తామన్నారు. పన్నులు చెల్లించని వాహన యజమానులు సకాలంలో పన్నులు చెల్లించి ప్రగతికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

రైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-కొండాపురం: ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలు అప్పుల ఊబిలో చిక్కుకొని ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అయిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్టుకూడ లేదని ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు చమరగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని రైతుసంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సుదర్శన్ రెడ్డి, రైతుసంఘం మండల అధ్యక్షులు జయంతు పేర్కొన్నారు. గురవారం స్థానిక కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, 2022సంవత్సరం నకు గాను పంటల భీమా వెంటనే ఇవ్వాలని, తెలంగాణ మాదిరి రైతు బంధు ఇవ్వాలని, రైతు ఆత్మహత్యలు ఆగేలా చర్యలు ప్రత్యేక ప్రణాళిక రచించాలని, ప్రభుత్వం పెట్టుబడి సాయం అందచేయాలని డిమాండ్‌చేశారు. రైతు సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో అల్‌హబీబా విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఇంటర్ ఫలతాల్లో కడప నగరానికి చెందిన అల్‌హబీబా జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అత్యుత్తమ మార్కులు సాధించారని కళాశాల చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సీఈసీ ఇంగ్లీష్ విభాగంలో సయ్యద్ అమీనా 960 మార్కులు సాధించి స్టేట్ టాపర్‌గా నిలిచారన్నారు. జూనియర్ సీఈసీ ఇంగ్లీష్ విభాగం నుండి షేక్ అఫా 500కు గాను 460 మార్కులు సాధించారన్నారు. సీనియర్ బైపీసీ నుండి షేక్ ఫాతిమా జూహ్రా 891 మార్కులు సాధించారన్నారు. ఫీహా 865మార్కులు సాధించిందన్నారు. అఖికా పర్హాన్ 794 మార్కులు, షేక్ మహబూబ్ చాన్ మస్తాని 773 మార్కులు సాధించారన్నారు. ఇంకా చాలా మంది విద్యార్థులు డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా కళాశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు రెండు సంవత్సరాలు ఇంటర్మీడియేట్ విద్యను ఉచితంగా అందిస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన ఈ విద్యార్థులను చైర్మన్ లయన్ పఠాన్ అక్బర్‌ఖాన్ కళాశాల ప్రాంగణంలో అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డివి పవన్‌కుమార్‌రెడ్డి, బాటనీ లెక్చరర్స్ సయ్యదాబాను, షేక్ నసీమా, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎంపీపీ

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ప్రారంభమైన బ్రహ్మంగారి ఉత్సవాలకు అంగడి యాజమాన్యాలు, ప్రజలు, భక్తులకు ఆటంకాలు కలగనీయకుండా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేక వసతులకు సహకరించాలని మండల ఎంపీపీ వీరనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఐ విద్యాసాగర్‌తో కలిసి దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఉత్సవాలను అంగళ్ల ముందుకు రాకుండా, వాహణాలు అంగళ్ల ముందర పెట్టి భక్తులకు ఆటంకం కలగనీయకుండా చూడాలని, భక్తులకు ఏర్పాట్లపై ఆయన పరిశీలించారు.

ఇంటింటా సర్వేలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

విశాలాంధ్ర-కడప రూరల్ : ప్రభుత్వ పురుషుల కళాశాల స్వయం ప్రతిపత్తి, కడప ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు నాలుగవ రోజు గురువారం నిరంజన్ నగర్‌లో కేంద్ర రాష్ట్ర ఎన్ఎస్ఎస్ అధికారుల ఆదేశాల మేరకు యూత్ పాలసీపై ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సర్వే నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సర్వే వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ డాక్టర్ అంకాల నాగరాజు వాలంటీర్లు పాల్గొన్నారు.

మదర్‌లాండ్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలలో అఫ్జల్‌ఖాన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని మట్టిపెద్దపులి నందు ఉన్న మదర్‌ల్యాండ్ స్కూల్ నందు కరస్పాడెంట్ షేక్ సాదిక్‌బాషా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో వైస్సార్సీపీ కడప నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి, బనగానపల్లె అసెంబ్లీ పరిశీలకులు అఫ్జల్ ఖాన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్ లను అందజేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నియోజకవర్గంలోని విద్యార్థిని,విద్యార్థులు మంచిగా క్రమశిక్షణతో చదివి మంచి ఉన్నత మార్కులు సాధించి, గొప్ప స్థానంలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వారికి చదువు, చదువులో వున్నా విలువపై అవగాహన కలిపించారు. ఈ కార్యక్రమంలో మదర్ ల్యాండ్ కరెస్పాడెంట్ షైక్ సాదిక్ బాషా, స్కూల్లో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

పంపిణీకి జనుము విత్తనాలు

విశాలాంధ్ర - చెన్నూరు: మండలంలో మొదటి విడతగా 18 క్వింటాళ్ల జనుములు విత్తనాలు రైతులకు పంపిణీ చేయుటకు రైతుబరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రామనపల్లెలో 10 క్వింటాళ్లు, చెన్నూరు 1,3 లో 5 క్వింటాళ్లు,కనపర్తిలో 3 క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాలలో జనుమ విత్తనాలు ఉన్నాయన్నారు. కేజీ జనుము పూర్తి ధర రూ.84 రైతు వాటా రూ.42 సబ్సిడీ రూ.42 గా ఉన్నదని, రైతుకు ఉన్న విస్తీర్ణాన్ని బట్టి ఎకరాకు 10 కేజీల చొప్పున గరిష్ఠంగా 50 కేజీలు ఇవ్వబడునని తెలిపారు. కడప సహాయ వ్యవసాయ సంచాలకులు డి సుబ్బారావు చెన్నూరు గ్రామంలో రైతులకు జనుము విత్తనాలు అందజేసి జనుము విత్తనాల పంపిణీని మొదలు పంపిణీ చేయడం జరిగింది జరిగింది. రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఫోన్ మరియు ఆధార్ తో రైతు భరోసా కేంద్రానికి సందర్శించి రైతులు జనుము విత్తనాలు పొందవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి చరణ్ కుమార్ రెడ్డి, జి రామకృష్ణారెడ్డి సృజన పాల్గొన్నారు.

దిగువపేట ఎంపీపీ స్కూల్ విద్యార్థుల ఎడ్యుకేషన్ టూర్

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : సిద్ధవటం దిగువపేట లోని ఎంపీపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులను స్థానిక ఎంఈఓ పర్మిషన్‌తో టీచర్లు అంజనమ్మ, ప్రసన్న, నీలి శ్రీనివాసరావులు ఎడ్యుకేషన్ టూర్ కోసం సిద్ధవటం కోట, సిద్ధవటం ఏరు , పరిసర ప్రాంతాలలో విద్యార్థులను తీసుకువెళ్లి అక్కడి వింతలు విశేషాలు విద్యార్థులకు వివరించారు. దిగువపేట ఎస్సీ కాలనీకి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఎడ్యుకేషన్ టూర్‌కు టీచర్లు తీసుకువెళ్లడంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ఎడ్యుకేషన్ టూర్‌లు వినోదాన్ని, విజ్ఞానాన్ని ఇస్తాయని, ఈ టూర్ మాకు ఎంతగానో ఉపయోగపడిందని విద్యార్థులు సంతోషించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం దిగవపేట ఎస్‌సి కాలనీ ఎంపీపీ స్కూల్ కు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారిని లిల్లెమ్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గణేష్ పురంలో పోలేపల్లి ఫౌండేషన్ సహకారంతో ఉచిత మహిళ కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఎంతో ఉపయోగపడ తాయని అన్నారు. ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణా తరగతులు ఉపయోగపడతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు నిత్యవసరాల కోసం ఉపాధి కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థను అభినందించారు. ట్రైనర్ విజయ మాట్లాడుతూ 30 మంది మహిళలకు ఉచితంగా శిక్షణ ఆరు నెలల పాటు అందిస్తున్నామని ఇంకా ఎవరైనా ఉంటే సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, ఉత్తమ్ రెడ్డి, శంకర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

వివేకా పీఏ కృష్ణారెడ్డిని విచారించిన సీబీఐ

విశాలాంధ్ర-పులివెందుల: మాజీ మంత్రి వివేకా పీఏ కృష్ణారెడ్డిని గురువారం సీబీఐ అధికారులు విచారించారు. వివేకా హత్య కేసులో అనుమానితుడిగా కృష్ణారెడ్డి అరోపణలు ఎదుర్కొం టున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సీబీఐ అధికారులు సుమారు 11గంటల ప్రాంతంలో కృష్ణారెడ్డి ఇంటికి వెళ్లారు. దాదాపు మధ్యాహ్నం 1.30గంటల వరకు విచారించారు. అయితే ఇంటిలో కృష్ణారెడ్డి ఉన్నారా లేరా అన్న విషయం తెలియరాలేదు. కాకపోతే కృష్ణారెడ్డి భార్య సుజాతమ్మ, కుమారుడు రాజేష్‌ను విచారించినట్లు తెలుస్తోంది. వీరి నుంచి పలు కీలక అంశాలను సీబీఐ అధికారులు సేకరించినట్లు విశ్వసనీయ సమాచారం.

విశాలాంధ్ర

అన్నమయ్య జిల్లా

ఇంటర్ ఫలితాలలో చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-పీలేరు: ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో పీలేరు పట్టణంలోని అగ్రగామి విద్యా సంస్థ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం తమ ప్రతిభను చాటుకున్నారని కళాశాల కరస్పాండెంట్ సుధానంద రెడ్డి, ప్రిన్సిపాల్ నాగార్జున రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు పట్టణంలో ప్రతి ఏడాది ఇంటర్ పరీక్ష ఫలితాలలో తమ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ చాటు కుందని తెలిపారు.ద్వితీయ సంవత్సరాలలో ఎంపీసీ గ్రూప్ నందు సాహిల్ ఖాన్ 1000కి 984, బి. సోనీ ప్రియా 971,బైపీసీ విభాగం నందు సాయి పవిత్ర 988 ఎస్ఎం మెహ్రూన్ 983 సిఇసి విభాగంలో చరణ్ తేజ 933,నరసింహా 925 అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ నందు మానస 470కు 453, సిఇసి గ్రూపు నందు హిమా కిరణ్ రెడ్డి 437 అంతేకాకుండా ద్వితీయ సంవత్సరంలో 900 పైబడిన మార్కులు 25 మంది కి ప్రథమ సంవత్సరంలో 400 మార్కులు పైగా 35 మంది విద్యార్థులు సాధించినట్లు వారు పేర్కొన్నారు తమ శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో చదివిన విద్యార్థులకు డైరెక్టర్లు జనార్దన్ రెడ్డి, చంద్రశేఖర్, లోకేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు మరియు అధ్యాపకులు అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో జ్ఞానాంబిక విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అన్నమయ్య జిల్లా మదనపల్లి కి చెందిన జ్ఞానాంబిక జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు సాధించి కార్పొరేట్ కళాశాలలు దీటుగా ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా జ్ఞానాంబికా జూనియర్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ సీనియర్ ఎంపీసీ విభాగానికి చెందిన సి శిల్ప 1000 మార్కులు గానో 991 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించినందుకు చాలా గర్వంగా ఉందన్నారు. 2006లో స్థాపించిన జ్ఞానాంబిక జూనియర్ కళాశాల నేడు కార్పొరేట్ కళాశాల దీటుగా విద్యా బోధన అందిస్తూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందన్నారు. అకడమిక్ ప్రిన్సిపాల్ ఆర్ వెంకటాచలపతి మాట్లాడుతూ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో కూడా జ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని, కళాశాల ఉత్తీర్ణత 80.2 3% ఉత్తీర్ణత వచ్చిందని పేర్కొన్నారు. జ్ఞానాంబికా విద్యా సంస్థల కరస్పాండెంట్ ఆర్ గురు ప్రసాద్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల హవా

- హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపాల్ తారక రామ నాయుడు

విశాలాంధ్ర-మదనపల్లె : ఏపీ ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ -2023 ఫలితాల్లో మదనపల్లె పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ హవాను కొనసాగించారు. ఈ సందర్భంగా గురువారం ప్రిన్సిపాల్ తారకరామ నాయుడు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకుగాను బి.మౌనిక 980,ఎం.కృతిక 976,కె.భావన 976,ఎ.ఇషిత 974 మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా బైపీసీలో 1000 మార్కులకుగాను జి.గిరి వర్షిత 970,వి.అమీనా అంజూమ్ 968,ఎం.దీహర శ్రీ 950 మార్కులు సాధించారన్నారు.ఇకపోతే మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను వి.సాయి మేఘన 462,ఎ.కళ్యాణి 462,కె.దావన్ త్రివేది 462,ఎస్.హర్షిత 460,కె.విష్ణుప్రియ 460 మార్కులు సాధించారన్నారు.బైపీసీలో 440 మార్కులకుగాను వి.అక్షయ 433,షేక్ సానియా 423,జి.ఎస్.ఇస్రా 422 మార్కులు సాధించి సత్తా చాటాన్నారు.తమ కళాశాల ప్రతి ఏడాది మెరుగైన ఫలితాలు సాధించడం గర్వంగా ఉందన్నారు.ఇంతటి గొప్ప ఫలితాలు రావడానికి దోహదపడిన అధ్యాపకులు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ తారకరామ నాయుడు,ఏజీఎం శ్రీనివాసులు కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శు భాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసిన డిపిఓ

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని నీలకంఠ రావు పేట గ్రామ సచివాలయాన్ని గురువారం ఆకస్మికంగా జిల్లా పంచాయతీ అధికారి మరియు స్త్రీ మరియు శిశు సంక్షే మ శాఖ ప్రాజెక్ట్ అధికారినీ ధనలక్ష్మీ తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.సచివాలయ సిబ్బంది పనితీరు మరియు రికార్డ్స్ పరిశీలించి సూచనలు ఇచ్చారు. అనంతరం ఎస్‌డబ్లుపీసీ సెంటర్ ను సందర్శించి సూచనలు సలహాలు సిబ్బందికి ఇచ్చారు. అనంతరం నీలకంఠరావు పేట స్కూల్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమము లో వీరితో పాటు విస్తరణ అధికారి ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్వైజర్స్ అరుణ, పద్మజ. సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రైల్వేకోడూరుకు జిల్లా ఇంచార్జ్ మంత్రి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:అన్నమయ్య జిల్లా, రైల్వేకోడూరులో జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి శుక్రవారం(నేడు) పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. ఈ మేరకు గురువారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం నెల్లూరు నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు రైల్వే కోడూరుకు చేరుకుంటారు. రైల్వే కోడూరులో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ అగ్రి ల్యాబ్ ను ప్రారంభిస్తారు. అనంతరం అక్కడ రైతులతో ముఖాముఖి చర్చిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు రైల్వేకోడూరు నుంచి బయలుదేరి 12:30కు అనంతరాజుపేటకు చేరుకుంటారు. అనంతరాజుపేట ఉద్యానవన విశ్వవిద్యాలయంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు అనంతరాజుపేట నుంచి రోడ్డు మార్గన బయలుదేరి నెల్లూరు జిల్లా పొదలకూరుకు మంత్రి బయలుదేరి వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలియపరిచారు.

ఉద్యానవనశాఖ కలెక్షన్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర - రామాపురం : ఉద్యానవన శాఖల ద్వారా కలెక్షన్ సెంటర్ ను అన్నమయ్య జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవిచంద్రబాబు ప్రారంభించారు. మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ పరిధిలోని జాతీయ రహదారిలో పక్కన ఏర్పాటు చేసిన జన చైతన్య ఉత్పత్తి దారుల పరస్పర సహాయక సహకార సంఘం సమస్త నిర్మించిన కలెక్షన్ సెంటర్ ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ పి వో ద్వారా నిర్మించిన కలెక్షన్ సెంటర్ కి 75% సబ్సిడీ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది అన్నారు. కలెక్షన్ సెంటర్ నిర్మాణానికి రూ 11.25 లక్షలు సబ్సిడీ ఇవ్వడం జరిగిందని కలెక్షన్ సెంటర్ నందు మామిడి మరియు ఇతర ఉద్యాన పంటలు ఉత్పత్తి . గ్రేడింగ్. ప్యాకింగ్. నిలువ చేసుకోవడం ఉద్యాన పంట ఉత్పత్తుల మార్కెటింగ్. క్రయవిక్రయాలు నిర్వహించడం చేసుకోవచ్చన్నారు.రైతులు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ మాట్లాడుతూ విత్తనాలు. ఎరువులు. పురుగుమందులు. క్రయ విక్రయాలు కలెక్షన్ సెంటర్ల ద్వారా నిర్వహించుకోవచ్చునని అన్నారు. సి హెచ్ గ్రాఫ్స్ ద్వారా వ్యవసాయ పనిముట్లను కూడా సబ్సిడీ రూపంలో పొందవచ్చునని రైతులకు ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ జయ రాణి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి. రామాపురం జడ్పిటిసి మాసన వెంకటరమణ .మండల హార్టికల్చర్ అధికారి నాగమణి. మండల వ్యవసాయ అధికారి నాగమణి. జన చైతన్య సంఘం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి. నాగేశ్వరనాయుడు. అశోక్ రాజు మాస్టర్ ట్రైనర్ మధుకర్ రైతులు వెంకటరామరాజు. గంగయ్య. ప్రసాద్ పాల్గొన్నారు.

మే నెలాఖరులోగా లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పూర్తి కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మే నెలాఖరులోగా జరికోన, గాలివీడు, రామాపురం మరియు ఎల్ ఆర్ పల్లె సప్లై ఛానల్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ పూర్తిచేయాలని తహసీల్దార్ లను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం, రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జరికోన, గాలివీడు, రామాపురం మరియు ఎల్ ఆర్ పల్లె సప్లైఛానల్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ వేగవంతంపై సంబంధిత తహసీల్దార్ లు, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ గిరీషా పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ....జరికోన, గాలివీడు, రామాపురం మరియు ఎల్ ఆర్ పల్లె సప్లై ఛానల్ మరియు లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణ ఎంత చేశారు... ఎంత చేయాలి...ఏ స్టేజిలో ఉంది తదితర వివరాలు అడిగి తెలుసుకుని ప్రాధాన్యత క్రమంలో డిక్లరేషన్, ప్రపోసల్స్, అవార్డు, పొజిషన్ హ్యాండ్ ఓవర్ తదితర భూ సేకరణ స్టేజ్ కన్వర్షన్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. గాలివీడు లిఫ్ట్ స్కీం సంబంధించి రాయచోటి మండలంలో మాధవరం, గొర్లముద్దివీడు గ్రామాలు, గాలివీడు మండలంలో గాలివీడు, పేరంపల్లి, గోపనపల్లి, ఎగువగొట్టివీడు, నూలివీడు, మాధవరం గ్రామాల్లో మొత్తం పట్టాభూమి 25.350 ఎకరాలు, డీకేటి భూమి 7.960 ఎకరాలు, ప్రభుత్వ భూమి 6.480 ఎకరాలు, మొత్తం 39.290 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. జరికోన లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి సంబేపల్లి మండలంలోని శెట్టిపల్లి, దేవపట్ల గ్రామాల్లో మొత్తం పట్టా ల్యాండ్ 9.240 ఎకరాలు, డీకేటి ల్యాండ్ 1.810 ఎకరాలు, ప్రభుత్వ భూమి 15.140 ఎకరాలు, మొత్తం జరికోన లిఫ్ట్ ఇరిగేషన్ 26.290 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. లిఫ్ట్ స్కీమ్ రామాపురం మండలంలోని కల్పనాయన చెరువు, గోపగుడిపల్లి, గువ్వల చెరువు, లక్కిరెడ్డిపల్లె మండలంలోని చెంచర్లపల్లె, దబ్బేపల్లి, కుర్నూతల, మద్దిరేవుల గ్రామాల్లో మొత్తం 71.323 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. ఫారం సి పూర్తయిన వెంటనే అవార్డు పాస్ చేసి పరిహారం పంపిణీ చేయాలన్నారు. అలాగే సప్లై ఛానల్ సంబంధించి రామాపురం మండలం హసనాపురంలో 6.174 ఎకరాలు, లక్కిరెడ్డిపల్లి మండలంలోని దిన్నెపాడు, బి.ఎర్రగుడి, కుర్నూతల, మద్దిరేవుల గ్రామాలలో మొత్తం 35.151 ఎకరాల భూసేకరణ చేయాల్సిందన్నారు. నిర్దేశించిన గడువులోగా భూ సేకరణ ప్రక్రియ పనులు పూర్తి కావాలని ఆదేశించారు. ఈ సమీక్షలో రాయచోటి ఆర్ డిఓ రంగస్వామి, ఇరిగేషన్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయరాజ్, కలెక్టరేట్ భూ సేకరణ విభాగం సూపరింటెంట్ మహేశ్వర రెడ్డి, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయంలో అందరూ సమానులే:ఎంపీ మిధున్ రెడ్డి

ఎంపీ ఎమ్మెల్యేల సమక్షంలో అధ్యక్ష ఉపాధ్యక్ష సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో తిరుపతి రోడ్డులోని ఎంఎస్ఆర్ గార్డెన్స్ నందు గురువారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా వారి సమక్షంలో నూతనంగా పీలేరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్‌గా నియమింపబడిన చంద్రగిరి యల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఏ వర్గాల వారైనా రాజకీయంలో అందరూ సమానులేనని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానంతో పాటు ప్రత్యేక స్థానాన్ని కల్పించటం మరియు పెద్దపీట వేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశం లోనే ఏ రాష్ట్రంలో కూడా అమలు కాని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వారి ప్రయోజనాల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా ప్రతి లబ్దిదారునికి లబ్ధి చేకూర్చిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన ఉద్ఘాటించారు. ప్రతిపక్షాలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక అవాకులు, చవాకులు లతోపాటు విమర్శలు చేయడమే తప్ప ఒరిగిందేమీ లేదని ఆయన చమత్కరించారు. రానున్న ఎన్నికలలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో ప్రభంజనంతో పాటు విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అంటేనే వైసిపి, వైసిపి అంటేనే సంక్షేమమని దేశంలోని ఇతర రాష్ట్రాలలోని అధికార ప్రతిపక్షాలు చర్చించుకోవడం సంక్షేమ పథకాల గురించి వారి రాష్ట్రాలలో కూడా అమలు చేయడం కోసం మన వైసీపీ ప్రభుత్వం నుంచి చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు వారు కూడా ఆయా రాష్ట్రాలలో అమలు చేస్తే రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారాన్ని చేపడతారని వారు అనుకోవటం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్గా చంద్రగిరి యల్లయ్య, ఉపాధ్యక్షులుగా రమేష్ రెడ్డి మరియు సభ్యులకు ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ డైరెక్టర్లు మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి కోసం మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత అభివృద్ధి చేయుటకు తాము కృషి చేస్తామని తెలిపారు. తమకు ఈ పదవి కల్పించడంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,ఏపీ డీఎంసీ చైర్మన్ హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ రెడ్డి,కె.వి పల్లి మండల జడ్పిటిసి గజ్జల శృతి గజ్జల శృతి సీన్ రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా,కెవి. పల్లి మాజీ జడ్పీటీసీ, వైసీపీ నాయకులు జయరామ చంద్రయ్య (జయన్న),ఉదయ్,పీలేరు వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు షఫీ పాల్గొన్నారు.

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం:ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని అన్నమయ్య జిల్లా అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్ పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో పాత గొల్లపల్లె కు చెందిన యువకులు తీసిన ఇంటికి వెలుగు ఆడబిడ్డ, బైక్ కు వెలుగు హెల్మెట్ అనే షార్ట్ ఫిల్మ్ ను అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మీ లు కలిసి విడుదల చేశారు. అనంతరం వారు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించిన పోస్టర్ల ను విడుదల చేసి విద్యార్థులతో కలిసి ఆ చిత్రాన్ని వీక్షించారు. విద్యార్థుల కోసం అక్కడ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ధనలక్ష్మీ లు మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం వల్ల ఏదైనా అనుకోని రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు తలకు హెల్మెట్ రక్షణగా ఉంటుందని దీంతో ప్రాణాపాయం నుండి భయటపడవచ్చునన్నారు. మోటార్ వాహనం చట్టంలోని నిబంధనల కోసమో, పోలీసులు వేసే జరిమానాల నుంచి తప్పించుకోవడం కోసమో కాకుండా మన భద్రత కోసం ,డ్రైవింగ్ చేసే సమయంలో మన కుటుంబాలను గుర్తు చేసుకోవాలని వారు తెలిపారు. అదే విధంగా సాయి ఇంజనీర్ కళాశాల డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, వీఆర్డీఎస్ చైర్మెన్ సురేంద్ర రెడ్డి లు మాట్లాడుతూ యువత పెడదోవపడకుండా భాధ్యతయుతంగా క్రమశిక్షణతో డ్రైవింగ్ చేయడం వల్లన రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చునని వారు తెలిపారు. రాయచోటి ప్రాంతానికి చెందిన యువత ఇటీవల కాలంలో ఇలాంటి చక్కటి షార్ట్ ఫిల్మ్ లు తీయడం గొప్ప విషయమని సినీ నటుడు ముజీబ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలాజీ,షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ గంగాప్రసాద్, నటులు యోగి, నాగార్జున, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: గంగమ్మతల్లి కి ఎంతో చరిత్ర ఉన్న మండల కేంద్రంలోని పాత బజారు లో వెలసిన గంగమ్మతల్లి జాతర గురువారం అంగరంగ వైభవంగా జరిగింది.అమ్మవారిని ప్రత్యేకంగా తయారు చేసిన వేపమండల గుడిలోకి తీసుకొచ్చే సమయంలో భక్తులు గంగమ్మ తల్లి కి ఎదురు గుంబంగా ఇష్టమైన నైవేద్యాలు సమర్పించేందుకు పోటీ పడ్డారు.గంగమ్మా మము కరుణించమ్మా అంటూ వరపడ్డారు.గంగమ్మ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ వారు క్యూ ఏర్పాటు చేశారు.గంగమ్మ కు మొక్కుబడులు ఉన్న వారు చీరలు వేసి, కానుకలు వేసి మొక్కుబడులు తీర్చుకున్నారు. వివిధ వేషధారణలు వేసి పలువురిని ఆకట్టుకున్నారు.భక్తుల తాకిడి పెరిగిపోయింది. స్థానికులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలాది మంది తరలివచ్చి గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు.భక్తులు వేకువ జామున నుంచే జనం కిక్కిరిసి పోయారు. భక్తులను అదుపు చేయడం పోలీసులకు,గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ వారికి సాధ్యం కాలేదు.సిఐ.ఎస్.విశ్వనాథరెడ్డి అద్వర్యంలో ఎస్ఐ.మోహన్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు, వేంకటేశ్వర్లు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు, దొంగలు ఉన్నారని విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ జేబు దొంగలు తమ చేతి వాటాన్ని ప్రదర్శించి కొండమ్మ అనే మహిళ కు చెందిన సుమారు 2 లక్షల 50 వేల రూపాయలు విలువ చేసే బంగారు చోరీ జరిగింది.బాధితరాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది.ప్రదాన రహదారులలో అక్కడక్కడ చలువ పందిళ్ళు, షామియానాలు ఏర్పాటు చేశారు.మానవత మూర్తులు మంచినీళ్లు,మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు చేసి దాహం తీర్చి దాతృత్వాన్ని చాటుకున్నారు.కోడూరు టౌన్ లో పాతబజారు, కొత్త బజారు, జాతీయ రహదారిలో, రైల్వే స్టేషన్ రోడ్డులో తదితర ప్రాంతాలలో రంగు రంగుల విద్యుత్తు దీపాలంకరణలు చేసి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు లో పాల్గొన్నారు.జాతర నందు చిన్నారుల ఆటవిడుపు కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ లో యంత్రాలు కనువిందు చేశాయి.ఆట బొమ్మల కోసం చిన్న పిల్లలు తల్లిదండ్రులవెంటపడి చిరాకు తెప్పించి ఆట పట్టించారు.చిన్న పిల్లలు పీకలు ఊదడంతో శబ్దకాలుష్యం పెరిగి పోయింది. పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర- చిట్వేల్ : మండలం రాజుకుంట గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు పొంగుబాలు కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించి కాయ కర్పూరము సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంధర్భంగా మండలంలోని ప్రముఖులు వైఎస్సార్సీపీ జనసెన తెలుగు దేశం పార్టీకి చెందిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సర్పంచ్ నరసింహ తెలుగు సినిమా పరిశ్రమ నాయకుడు నాగార్జున రాజు దొరస్వామి నానబాల బ్రదర్స్ మన్మధ మరియు గ్రామ పెద్దలు వేలాది మంది ప్రజలకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు మండల కన్వీనర్ శ్రీనివాసులు రెడ్డి, సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి, రమణా రెడ్డి, మలిశెట్టి వెంకట రమణ, లింగం లక్ష్మీకర్, సీఐ విశ్వనాథ రెడ్డి, లోకేష్, చిన్నా, కనకరాజు తదితరులు అమ్మ వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి రేపటి వరకు గడువు పెంపు

విశాలాంధ్ర -మదనపల్లి :గుర్రంకొండ ఏపీ గురుకుల విద్యాలయాల ప్రవేశ దరఖాస్తుకు ఈనెల 28వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు గుర్రంకొండ ఏపీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు 5,6,7,8 తరగతులకు పాఠశాలలో ప్రవేశం పొందడానికి ఆసక్తి గల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఇందుకోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తదుపరి మే 20వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు

సీపీస్ రద్దుకు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ మద్దతు

విశాలాంధ్ర-పీలేరు: సీపీస్ రద్దు కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తాటిపర్తి గంగాధర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్ బాబు, నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామమూర్తి లు తెలిపారు.ఈ సందర్భంగా గంగాధర్ మాటలాడుతు విశాఖ సాగర తీరంలో ఉద్యోగుల ఉప్పెన సర్కార్ గుండెల్లో నిప్పుల కుపంపటి రేపాలి. మరో విజయవాడ ఛలో, నిన్నటిపార్వతీ పురం ప్రదర్శనకు మించి విజయ వంతం కావాలి. సీపీస్ రద్దు ఉద్యమం ఉద్యోగుల ఉప్పెన కు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని తెలిపారు.ఈ ఉద్యమనికి ఉద్యోగులు అధిక సంఖ్యలో తరలి రావాలని తెలిపారు.

కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 92శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర:-పీలేరు: కలికిరి పట్టణంలోని నల్లారి అమరనాథ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత మార్చిలో జరిగిన పబ్లిక్ పరీక్షలలో రెండవ సంవత్సరం విద్యార్థులు 60%, మొదటి సంవత్సరం విద్యార్థులు 41శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ పి. స్వరూప తెలిపారు. అత్యధికంగా రెండవ సంవత్సర ఫలితాలలో సి. చరణ్ తేజ బైపీసీ నందు వెయ్యికి 914 మార్కులు, వి. స్వాతి ఎంపీసీ నందు వెయ్యికి 912 మార్కులు సాధించారు. అదేవిధంగా మొదటి సంవత్సర ఫలితాలలో సి. మౌనిక బైపీసీ నందు 440కి గానూ 405 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్వరూప తెలిపారు, మండలం లోనే అత్యధిక మార్కులు సాధించిన వారిలో మౌనిక ఉంది అని వారు తెలిపారు . ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను ప్రిన్సిపాల్ మరియు బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు

వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర- రామాపురం : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రామాపురం మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మండల కేంద్రమైన రామాపురం లోని శాఖ గ్రంథాలయంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మే నెల 8వ తేదీ నుంచి విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారని వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయం వృధా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి గ్రంధాలయానికి వచ్చే అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పులినీరజ రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: స్థానిక మండల కేంద్రంలోని కలకడ రోడ్డు నందు గల ఇండియన్ పబ్లిక్ స్కూల్ 12వ వార్షికోత్సవం జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో రెడ్డి సామాజిక సేవా సంఘం ఆధ్వర్యంలో రామయ్య మెడికల్ కాలేజ్ ఆఫ్ బెంగళూరు లో ప్యానల్ రీప్లేస్మెంట్ థెరపీ చేస్తున్నటువంటి విద్యార్థిని పులి నీరజారెడ్డికి బంగారు పతకం ఇవ్వడం జరిగింది. ఈ పథకం యొక్క కార్యక్రమంలో రెడ్డి సామాజిక సేవా సంఘం అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి న్యాయవాది రాంప్రసాద్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు వై ఆదినారాయణ రెడ్డి, బంగారు పథకం గ్రహీత తండ్రి వెంకటనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు. మాజీ మార్కుఫెడ్ చైర్మన్ నల్లరి తిమ్మారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రంగనాథరెడ్డి, ప్రైవేటు విద్యా సంస్థల అన్నమయ్య జిల్లా అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : గంగమ్మ జాతర సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు గురువారం గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు.గంగమ్మ జాతర నిర్వహణ కమిటీ వారు ఎమ్మెల్యే కి, ఎమ్మెల్యే అనుచరులను ప్రత్యేకంగా ఆహ్వానించి దర్శన సౌభాగ్యం కల్పించారు.ఎమ్మెల్యే రెండు చేతులు జోడించి భక్తులకు నమస్కరించారు. వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు గ్రామపంచాయితీ ఉపసర్పంచ్ తోట శివసాయి, వైసిపి సీనియర్ నాయకులు కొరెడ్డి సిద్దయ్య , రాజంపేట డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, చిట్వేల్ మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచులు బుడిగి శివయ్య, నాయని హరికృష్ణారెడ్డి, శ్రీరామ్ వినోద్, కోటగుండ్ల గోపి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, ఆనాల చంగల్ రెడ్డి, వైసిపి నాయకులు తొండం రాజేంద్ర, సింగమాల రాజగోపాల్, ఎంపిటిసి పందేటి జనార్దన్ రాజు, కొరముట్ల చంద్రశేఖర్, శ్రీరామ్ వినోద్, సింగమాల వినోద్ ఖన్నా, దామర్ల సిద్ధయ్య,డివి రమణ, ప్రతాప్ రెడ్డి, కంచర్ల రమణారెడ్డి తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొని గంగమ్మతల్లిని దర్శించుకున్నారు.

డెంగ్యూను అరికట్టాలని బాధితుల వినతి

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని మదన మోహన పురం గ్రామంలో నెల రోజులుగా డెంగ్యూ జ్వరాలు విజృంభించడంతో బాధితులు హుటా హుటిన తిరుపతి, ఏలూరు ,చెన్నై తదితర ప్రాంతాల్లో చికిత్స పొందుతున్నారు. వారికి డెంగ్యూ సోకినట్టు ఆ ప్రవేటు వైద్య సంస్థలు నిర్ధారించి చికిత్స నిర్వహిస్తున్నట్టు బాధితులు తెలిపారు. దీనిపై గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి తక్షణమే డెంగ్యూ వ్యాధిని నివారించాలని బాధితుడు వైసీపీ బి.సి.సెల్ నాయకులు చుక్కా వెంకటేశ్వరయ్య జిల్లా వైద్య సిబ్బందిని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సృజన మాట్లాడుతూ గ్రామంలో వారం క్రితం పారిశుధ్య చర్యలు చేపట్టామని జ్వరాలు ఉన్న మాట వాస్తవమని అవి డెంగ్యూ కాదని మరింత వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

నియోజకవర్గ ప్రజల కోసమే నా రాజకీయ జీవితం

మళ్ళీ నియోజకవర్గ పరిధిలో ఇంటింటికి నల్లారి పర్యటన -ఆశీర్వదించండి, ఆదరించండి అందరికి అందుబాటులో ఉంటా.

విశాలాంధ్ర-పీలేరు:-తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పీలేరు నియోజకవర్గ పరిధిలో ఏ కార్యక్రమం చేపట్టినా అది సంచ లనంగా మారుతోంది.రైతుల సమస్యలు పరిష్కారం కోసం రోడ్డెక్కితే తిరుపతి రోడ్డు వివేకా నంద సర్కిల్ నుండి ఎల్ బీఎస్ రోడ్డు నుండి ఎమ్ ఆర్ ఓ ఆఫీసుకు వినతిపత్రం ఇవ్వడానికి ఇసుక చల్లినా రాలనంత జనం ఐదు వేల మందికి పైగా ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొనటంతో, కిషోర్ కుమార్ రెడ్డి తమ ప్రత్యర్థులకు చుక్కలు చూపించారు.అదే తరహాలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మదనపల్లికి రావడంతో నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపు నివ్వడంతో,ఒకే యూనిఫాంలో వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాలపై ర్యాలీ,తో పాటు వందల సంఖ్యలో కార్లు మదనపల్లికి చేరుకొన్నారు.అక్కడ వర్షం రావడంతో వర్షాన్ని సైతం లెక్క చేయకుండా కార్యక్రమాన్ని జయప్రదం చేయడం మరో సంచల నంగా మారింది.అటు చూస్తే తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిదిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్, నాయకులు,కార్యకర్తలతో మూడు రోజుల పాటు రివ్యూ సర్వసభ్య సమావేశం జరిగింది.తెలుగుదేశం పార్టీ చేపట్టిన అతి పెద్ద కార్యక్రమాన్ని కిషోర్ కుమార్ రెడ్డి తమ భుజస్కంధాలపై మోపి ఎలాంటి అవక తవకలు జరగకుండా కార్యక్రమాన్ని విజయ వంతం చేసి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు మరింత చేరువయ్యారు.ఇటు చూస్తే టీడీపీ యువనేత నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువ గళం పాదయాత్రకు నియోజకవర్గ కార్యకర్తలకు పిలుపునివ్వడంతో,ఎటు చూసినా జనమే జనం పీలేరు జన సముద్రంగా మారి,పసుపు దళం పరవళ్లు తొక్కి జన సునామీని తలపించడం అధికార పార్టీ నాయకుల గుండెల్లో గుబులు పుట్టించి నిద్ర లేని రాత్రులు చేసి రాజకీయాల్లో కాకలు తీరిన కురు వృద్ధుల్ని కంటిమీద కునుకు లేకుండా చేసి సంచలనాలకు మారు పేరుగా నిలిచి యువ నేత నారా లోకేష్ దగ్గర కిషోర్ అన్నకు 2024లో గెలిపించండి అంటూ, యువ నేత నారా లోకేష్ బాబు అన్న మాటలు కార్యకర్తల్లో జోష్ నింపాయి. పీలేరు నియోజక వర్గంలో తను ఏ కార్యక్రమం చేపట్టిన అది సంచలనంగా మారుతుంది,తను నమ్ముకున్న కార్యకర్తలు, అభి మానులు ప్రతి కార్యక్రమం విజయవంతం కావడానికి కారణం అని ప్రతి సమావేశంలో కిషోర్ కుమార్ రెడ్డి తరచూ అంటుంటారు.తన ముందున్న సమస్య పరిష్కారం కావాలంటే బుద్ధి బలం కావాలి,తను రాజకీయాల్ని ఎదుర్కో వాలంటే ప్రజా బలం కావాలి అన్న నినాదంతో,పీలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి కార్యక్రమం ఆలోచనతో అడుగు ముందుకేసి. ముందు చూపుతో మహా మేధస్సు తో తెలుగుదేశం పార్టీ బలోపేతం దిశగా తన గెలుపే లక్ష్యంగా మరో సంచన నిర్ణయాయానికి శ్రీకారం చుట్టనున్నారని సమాచారం.

కుక్క మొరిగిందని దంపతులపై కత్తులతో దాడి

విశాలాంధ్ర-మదనపల్లి : కుక్క మొరిగిందని ఒకే ఒక్క కారణంతో ఇద్దరు యువకులు దంపతులపై కత్తులతో దాడికి పాల్పడి విచక్షణారహితంగా పొడిచారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను 108 లో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. పిటిఎం మండలంలో గురువారం కలకలం రేపిన ఘటనకు సంబంధించి పోలీసులు బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... మండలంలోని మల్లెల గ్రామానికి చెందిన దంపతులు రవీంద్ర60, సుజాత40ల పెంపుడు కుక్క గురువారం అటుగా వెళుతున్న యువకులను చూసి మొరిగిందని ఇద్దరు యువకులు ఆగ్రహించారు. వెంటనే పెంపుడు కుక్క యజమాని రవీంద్ర వద్దకు వచ్చి కత్తితో పొడిచి ఆపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. భర్తను కత్తులతో పరిచి కొడుతుండగా గమనించిన భార్య సుజాత దాడి నుంచి భర్తను కాపాడేందుకు వెళ్లడంతో మహిళ అని కూడా చూడకుండా ఆమెను కూడా చితకబాది కత్తులతో పొడిచి చంపడానికి ప్రయత్నం చేశారు. యువకుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాధితులను స్థానికులు గమనించి వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్సల అనంతరం రవీంద్ర పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రి అత్యవసర విభాగం వైద్యులు తిరుపతికి రెఫర్ చేశారు. సమాచారం అందుకున్న పీటీఎం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హెూదాపై

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా

విశాలాంధ్ర-పీలేరు : పీలేరు రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ముస్లిం మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా తెలిపారు. ఆయన పీలేరులో అజంతా టాకీస్ మిట్ట వద్ద కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల24న రాష్ట్ర పీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు చేపట్టిన తొలిసారి ఆయన అధ్యక్షతన విజయ వాడలో జరిగిన "జై భారత్ సత్యాగ్రహ"సభ విజయవంతం కావడం పై హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించిన వారికి విజయవాడ జింఖాన గ్రౌండ్ లో ఐదు వేల మందితో జరిగిన సభ వారికి చంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం ప్రత్యేక హెూదాపై పెట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారని ఆయన తెలిపారు.అంతే కాకుండా రైతులకు ఒకే సారి మూడు లక్షల వరకు రుణమాఫీ, అధికారం వచ్చిన రెండేళ్ల వరకు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించ నున్నట్లు తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి ఆరువేల రూపాయలు అందించ నున్నట్లు తెలిపారు.గ్యాస్ ధర తగ్గించి ఐదు వందలకే సిలిండర్ అందించే విధంగా కార్యాచరణ చేపట్ట నున్నట్లు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించారని ఆయన అన్నారు. రాయలసీమ అభివృద్ధి కొరకు బుందేల్ ఖండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజి కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో అధికార పార్టీ అమాంతంగా నిత్యావ సరాల ధరలు పెంచి పేదోడికి,కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిత్యావసర వస్తువుల ధరలు అదుపులోకి త్యావడం తధ్యమని అందరి చూపు కాంగ్రెస్ వైపు ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సెల్ అధ్యక్షులు బి. అర్ మల్లి కార్జునయ్య,పీలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తార్ ఈసూఫ్ అలీ,కలికిరి మండల రైతు సంఘం అధ్యక్షులు టీ రమణయ్య లు పాల్గొన్నారు.

పాఠశాలల సామాజిక తనిఖీపై ప్రధానోపాధ్యాయులకి శిక్షణా సమావేశం

విశాలాంధ్ర-పీలేరు :-మండలం లోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు స్థానిక ఆదర్శ పాఠశాల నందు పాఠశాలల సామాజిక తనిఖీ పై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖధికారి శ్రీ పి రెడ్డి భాషా గారి ఆధ్వర్యం లో, రిసోర్స్ పర్సన్ శ్రీ నాగేశ్వర రావు నిర్వహించారు. శిక్షణ ను ఉద్దేశించి మండల విద్యా శాఖాధికారి శ్రీ పి రెడ్డి భాషా మాట్లాడుతూ పేరెంట్స్ కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు అందరి భాగస్వామ్యంతో పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహించబడునని తెలిపారు. రిసోర్స్ పర్సన్ మాట్లాడుతూ పాఠశాల భౌతిక వనరులు, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, తరగతి గదులు ,ఫర్నిచర్ త్రాగునీరు విద్యుత్ సౌకర్యము, పాఠశాల ఫైర్ సేఫ్టీ ,పాఠశాలలో నిర్వహించు వివిధ రకాల పరీక్షలు, సహ పాఠ్య కార్యక్రమాలు,జగనన్న విద్యాకానుక, గ్రంథాలయము, ప్రయోగశాల, బోధన అభ్యసన సామాగ్రి, సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలో ప్రవేశాలు పెంచుట, బడి బయట పిల్లలను పాఠశాలలో చేర్పించుట, బాల బాలికల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు,పాఠశాల అభివృద్ధిలో పేరెంట్స్ కమిటీలను భాగస్వామ్యం చేయుట, మొదలగు అంశాలపై ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు.ఈ సర్వే ను మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తప్పక పూర్తి చేయాలని,ఈ కార్యక్రమం పాఠశాల అభివృద్ధి కి దోహద పడుతుందని తెలిపారు. ఈ సర్వే ని 29.4.2023 వ తేదీ లోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రిన్సిపాల్ లు,ప్రధానోపాధ్యాయులు, సి ఆర్ పి లు పాల్గొనడం జరిగింది.

మెరిసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

మదనపల్లి-విశాలాంధ్ర:బి కొత్తకోట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో సత్తా చాటారు ఈ కళాశాల కు చెందిన ఎస్ హాసన్ వల్లి ఇంటర్ రెండవ సంవత్సరం హెచ్ ఈ సి గ్రూపులో1000 మార్కులకు గాను 935 మార్కులు సాధించి ఈ గ్రూపులో జిల్లా లో టాపర్ గా నిలిచాడు అలాగే మండలంలో టాపర్ గా కూడా నిలిచాడు అదేవిధంగా ఎం జ్యోతిక సీఈసీ గ్రూపులో 1000 మార్కులు గాను 923 మార్కులు ఎం. రెడ్డి ఫరీద్ ఎంపీసీ గ్రూపులో 925 మార్కులు బి అర్షియా బైపీసీ గ్రూపులో 899 మార్కులు సాధించి మండలంలో అన్ని కళాశాల కంటే అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి వెంకటరమణ గురువారం విలేకరులకు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల నందు ఇంటర్ రెండవ సంవత్సరము చదువుతున్న 103 మంది విద్యార్థులకు గాను 76 మంది పాసై 73.72% అలాగే ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న1 16 మంది విద్యార్థులకు గాను 56 మంది విద్యార్థులు 48.27% ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపాడు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించిన మావిద్యార్థులకు ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల సిబ్బంది మాధవరెడ్డి బీసీ వెంకటేష్. రఘునాథ్ నాగరత్నమ్మ. శోభారాణి. కెవిఆర్ లోకేశ్వర .జీ వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు..

ఉచిత యోగా శిక్షణ శిబిరం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మే 1 వతేదీ నుంచి జూన్ 3 వరకు ఉచిత యోగా శిక్షణ శిబిరము ప్రారంభిస్తున్నట్లు బుద్ధ యోగ హెల్త్ ఆర్గనైజేషన్ సభ్యులు షేక్ సయ్యద్ వలి తెలిపారు.గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం 6 నుండి 7 గంటల వరకు తిరిగి సాయంత్రం 6 నుండి 7 గంటల వరకు రెండు పూటలా ఉచిత యోగ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.యోగా తరగతులు మండలంలోని విద్యార్థులు, యువకులు,వృద్ధులు, పిల్లలందరూ ఈ శిక్షణలో పాల్గొనవచ్చని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న పెద్దల మాటలను దృష్టిలో ఉంచుకొని యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చని వ్యాయామం ద్వారా ఎన్నో అనారోగ్య సమస్యలకు అధిగమించవచ్చునని పేర్కొన్నారు.ఇంతటి మంచి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకుని వారి ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ యోగా శిక్షణ శిబిరంలో ఆసక్తిగల వారు మరిన్ని వివరాలకు క్రింది నెంబర్లలో 91771 50755, 9391 88625 సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు పావని, చంద్రశేఖర్ నాయక్ ,విష్ణు ప్రియ, శ్రావణి,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల కొరకు సేకరించిన భూములకు పరిహారం పంపిణీ పూర్తి చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో నిర్మిస్తున్న జాతీయ రహదారులు ఎన్హెచ్ 71 మదనపల్లి నుండి పీలేరు, ఎన్హెచ్ 716 కడప నుండి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్ పరిధిలో ఇప్పటికే సేకరించి అవార్డు పాస్ చేసిన భూములకు వేగంగా పరిహారం పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో.. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులకు సేకరించిన భూములకు సంబంధించి లబ్ధిదారులకు పరిహారం చెల్లింపు అంశంపై ఆర్డీఓలు, తాసిల్దార్లు, ఎన్ హెచ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఎన్హెచ్ 71 కింద మదనపల్లి నుంచి పీలేరు వరకు వాయల్పాడు, కలికిరి, మదనపల్లి, పీలేరు నాలుగు మండలాల్లో సేకరించిన భూములకు సంబంధించి అవార్డ్స్ పాస్ చేసిన వాటిలో 84శాతం పరిహారం చెల్లింపు చేశారన్నారు. వచ్చే వారంలోగా 90 శాతం మేర తప్పనిసరిగా చెల్లింపులు పూర్తి చేయాలని సంబంధిత తాసిల్దార్లు, ఆర్డీఓను ఆదేశించారు. అలాగే అదనంగా అవార్డ్స్ పాస్ చేసిన వాటిలో 61 శాతం మేర చెల్లింపులు చేశారని, ఇందులో కూడా వచ్చే వారంలోగా 80 శాతం మేర పరిహారం పంపిణీ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎన్.హెచ్ 716 కింద కడప నుంచి రేణిగుంట మార్గంలో రాజంపేట డివిజన్కు సంబంధించి 72కిమీల మేర నిర్మిస్తున్న జాతీయ రహదారిలో నందలూరు, రాజంపేట, ఓబులవారిపల్లి పుల్లంపేట, రైల్వేకోడూరు 5 మండలాల్లోని 24 గ్రామాల పరిధిలో ఇప్పటికే సేకరించిన భూములకు సంబంధించి పరిహారం చెల్లింపు అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారులకు త్వరితగతిన పరిహారం చెల్లించేందుకు తహశీల్దార్లు కృషి చేయాలన్నారు. ఈ విషయాన్ని తాసిల్దార్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టరుకు సూచించారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియలన్నీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయా అంశాలలో పెండింగ్లో ఉన్న ఫైల్స్ పై వెంటనే నివేదికల రూపొందించి తదుపరి మంజూరు నిమిత్తం కలెక్టరేటుకు పంపించాలని సూచించారు. కోర్టు కేసులు మినహా అన్ని ఫైల్స్ వచ్చే వారంలోగా తప్పనిసరిగా పరిష్కరించాలని చెప్పారు. ఇందులో భాగంగా భూసేకరణ జరిపిన లబ్ధిదారులలో కొంతమంది ఇతర ప్రాంతాల్లో ఉన్నారని తాసిల్దార్లు కలెక్టరుకు వివరించారు. వీఆర్వోలు గ్రామాలలో విచారించి సంబంధిత లబ్ధిదారుల చిరునామాలు కనుగొని సమాచారం అందజేసి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిహారం చెల్లింపు అంశంలో ఎప్పటికప్పుడు తగు పర్యవేక్షణ చేయాలని సబ్ కలెక్టర్ మరియు ఆర్డీఓలకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈసమావేశంలో సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగస్వామి, మురళి, ఎన్ హెచ్ అధికారులు, తాసిల్దార్లు, డీటీలు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

- వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులను ఆదేశించిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనకు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి వివిధ అంశాలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ ఓ సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి ధనలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ....సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించేందుకు ప్రత్యేక కృషి చేయాలని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో భాగంగా అనీమియా నివారణ చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికల్లో రక్తహీనత బాధితులను గుర్తించిన వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎన్ సి డి సర్వేలో భాగంగా ఆధార్ కరెక్షన్ చేయడానికి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తుందని, ఆ దిశగా అధికారులందరూ కూడా పనిచేయాలన్నారు. ఏఎన్ఎం మరియు ఆశ వర్కర్స్ ప్రతి ఇంటిని సందర్శించి ఆరోగ్య పరీక్షలు చేయాలన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామీణ ప్రాంతాల్లో మంచి వైద్య సేవలు అందించి ప్రజల నుంచి మంచి మనలను పొందాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్లో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బంది నియామకం త్వరగా చేపట్టాలన్నారు. శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ఆదేశించారు. అలాగే చిన్నపిల్లల ఆధార్ అప్డేషన్ మీద ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎడ్యుకేషన్, శిశు సంక్షేమ శాఖ, వైద్యశాఖ పలు అంశాలపై సమీక్షించి కలెక్టర్లకు చీఫ్ సెక్రటరీ పలు సూచనలు ఇచ్చారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ....ప్రజా జీవన ప్రమాణాలను అభివృద్ధి పర్చడానికి సుస్థిర సమగ్రాభివృద్ధి లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కీలక అంశాల్లో సుస్థిరమైన, సమగ్రమైన అభివృద్ధి సాధించేందుకు సచివాలయం వారీగా లక్ష్యాలను విభజించుకుని వందశాతం ప్రగతి సాధించాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చడం, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వశాఖల పరంగా సేవలను మెరుగుపర్చడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ శాఖలన్నీ పరస్పర సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు.

రాజకీయంలో అందరూ సమానులే:ఎంపీ మిధున్ రెడ్డి

ఎంపీ ఎమ్మెల్యేల సమక్షంలో అధ్యక్ష ఉపాధ్యక్ష సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-పీలేరు: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి పీలేరు శాసనసభ్యులు చింతల రామచంద్రారెడ్డి సమక్షంలో తిరుపతి రోడ్డులోని ఎంఎస్ఆర్ గార్డెన్స్ నందు గురువారం మధ్యాహ్నం అంగరంగ వైభవంగా వారి సమక్షంలో నూతనంగా పీలేరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్గా నియమింపబడిన చంద్రగిరి యల్లయ్య, వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ఈ సందర్భంగా యువ ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఏ వర్గాల వారైనా రాజకీయంలో అందరూ సమానులేనని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సముచిత స్థానంతో పాటు ప్రత్యేక స్థానాన్ని కల్పిం చటం మరియు పెద్దపీట వేయడం జరిగిందని పేర్కొన్నారు. దేశం లోనే ఏ రాష్ట్రంలో కూడా అమలు కాని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వారి ప్రయోజనాల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడమే కాకుండా ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూర్చిన ఘనత ఒక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన ఉద్ఘాటించారు. ప్రతిపక్షాలు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక అవాకులు, చవాకులు లతోపాటు విమర్శలు చేయడమే తప్ప ఒరిగిందేమీ లేదని ఆయన చమత్కరించారు. రానున్న ఎన్నికలలో కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో ప్రభంజనంతో పాటు విజయం సాధిస్తుందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సంక్షేమం అంటేనే వైసిపి, వైసిపి అంటేనే సంక్షేమమని దేశంలోని ఇతర రాష్ట్రాలలోని అధికార ప్రతిపక్షాలు చర్చించుకోవడం సంక్షేమ పథకాల గురించి వారి రాష్ట్రాలలో కూడా అమలు చేయడం కోసం మన వైసీపీ ప్రభుత్వం నుంచి చేస్తున్న సంక్షేమ పథకాల అమలుకు వారు కూడా ఆయా రాష్ట్రాలలో అమలు చేస్తే రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారాన్ని చేపడతారని వారు అనుకోవటం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్గా చంద్రగిరి యల్లయ్య, ఉపాధ్యక్షులుగా రమేష్ రెడ్డి మరియు సభ్యులకు ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం జరిగిం దని తెలిపారు.అనంతరం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ డైరెక్టర్లు మాట్లాడుతూ వ్యవసాయ అభివృద్ధి కోసం మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరింత అభివృద్ధి చేయుటకు తాము కృషి చేస్తామని తెలిపారు. తమకు ఈ పదవి కల్పించడంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి,ఏపీ డీఎంసీ చైర్మన్ హరీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ రెడ్డి,కె.వి పల్లి మండల జడ్పిటిసి గజ్జల శృతి గజ్జల శృతి సీన్ రెడ్డి లకు ప్రత్యేక అభినందనలు తెలుపు తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీలేరు ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి, జడ్పిటిసి ఏటి రత్నశేఖర్ రెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా,కెవి. పల్లి మాజీ జడ్పీటీసీ, వైసీపీ నాయకులు జయరామ చంద్రయ్య (జయన్న),ఉదయ్,పీలేరు వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు షఫీ పాల్గొన్నారు.

గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సిసిఎల్ఏ కార్యాలయం నుండి రీసర్వే పురోగతి పై కలెక్టర్ లు, జేసిలతో సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వేను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ఓఆర్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్ ప్రక్రియలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బౌండరీ కన్ఫర్మేషన్, ఏరియా వ్యాలీడేషన్లను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ ఓఆర్, 13 నోటిఫికేషన్ తదితర ప్రక్రియలన్నీ కూడా పురోగతి కనిపించాలని, రోవర్ల ద్వారా హద్దురాలు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ... రీసర్వే పనులన్నీ సకాలంలో పూర్తిచేయలన్నారు. రోవర్ల ద్వారా హద్దురాళ్లు నాటడంలో లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్, మ్యుటేషన్, డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, రాయచోటి, మదనపల్లి ఆర్డీఓలు రంగ స్వామి, మురళి, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి జయారాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకోదండరామస్వామిని దర్శించుకున్న కలెక్టర్

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ శ్రీ సీతారామ లక్షణుల స్వాముల వారిని దర్శనం చేసుకునేందుకు గాను 28వ తేదీన ఒంటిమిట్టకు వస్తున్న సందర్భంగా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా కలెక్టర్ ఒంటిమిట్టకు వచ్చి టీటీడీ గెస్ట్ హౌస్ దగ్గర, టెంపుల్ దగ్గర ఏర్పాట్ల గురించి టీటీడీ అధికారులతో మాట్లాడి శ్రీ సీతారామ లక్ష్మణుల వారిని దర్శనం చేసుకున్నారు. కడప మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్, కడప ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, కడప ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, బద్వేలు ఆర్డీవో వెంకటరమణ, ఒంటిమిట్ట తాసిల్దార్ శ్రీనివాసులురెడ్డి, టిటిడి డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయుడు, టెంపుల్ సూపరెంట్ వెంకటేశయ్య, ఒంటిమిట్ట హెడ్ కానిస్టేబుల్ సుబ్బరాజు పాల్గొన్నారు.

ఉపనయన మహెూత్సవ మహెూత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు బ్రాహ్మణ సేవా సంఘ ఆధ్వర్యంలో 16వ ఉపనయన మహెూత్సవం కార్యక్రమం ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు అత్యంత వైభవంగా జరిగినది. కార్యక్రమంలో గణపతి పూజ, స్వస్తి వాచన, నాంది లతో ప్రారంభమై బ్రహ్మోపదేశం, శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్యుల వారి చిత్రపట ఊరేగింపుతో సమాప్తమైనది. వటువులు తమ బ్రహ్మచర్య దీక్షకై స్వీకరించిన పాలాశ దండకోలులను వినాయక దేవస్థానము వద్ద అప్పగించినారు.తదుపరి బ్రాహ్మణ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ శంకర జయంతి సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ శంకరాచార్యుల వారు హిందూ మత వ్యాప్తికై చేసిన ఆసేతు హిమాచలం పర్యటించి హిందూ మత అద్వైత స్థాపన గురించి వివరిస్తూ బ్రాహ్మణులందరూ కూడా హిందూ మత పురోభివృద్ధికి కృషి చేస్తూ మన సమాజంలో బ్రాహ్మణ విలువలను కాపాడవలేనని వివరించారు. ఈ కార్యక్రమంలో తెనాలి శేషగిరిరావు, ఉద్యా ఫణీంద్ర శర్మ, తెనాలి రామ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ రావు, రాజు స్వామి, నరసింహమూర్తి తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రసాయన రహిత కూరగాయ సాగు చేపడదాం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రసాయన రహిత కూరగాయ సాగు చేపట్టడం వల్ల ఆరోగ్యకరమైన పోషక విలువలతో కూడిన ఆహారం లభిస్తుందని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ తెలిపారు. గురువారం సంబేపల్లి ఆదర్శ పాఠశాలలోసూర్య మండలం ఆకారంలో నేలచెదును చేసి పది కిలోల ఘనజీవామృతం నేలలో వేసి సూర్య మండలం నమూనాలో 18 రకాల విత్తనాలతో విత్తన శుద్ధి చేసి నాటడం జరిగింది. ఈ విధానంతో తాజా ఆకుకూరలు, కూరగాయలు అందుబాటులో ఉంటాయనీ, రసాయన రహిత కూరగాయలు ఆకుకూరలు వాడడం వలన పోషక విలువలతో కూడిన ఆహారం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోవిద్యార్థినీ, విద్యార్థులతోపాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సుజాత,హరిప్రసాద్, శ్రీదేవి, సుధాకర్, వనిత,మల్లిఖార్జున ఉపాధ్యాయులు సాయినాథ్,సుశీల,పూర్ణిమ, ఆయేషా,పోసేశ్వర్, శశికళ,జయచంద్ర, మధు సూదన్ రెడ్డి ,షాహిదా,యోగేశ్వర్ రెడ్డి,రాజగోపాల్, మోహిసిన,రవినాయక్, నాగరాజు,మాధవయ్య, మౌనిక పాల్గొన్నారు.

కన్నుల పండుగ గా శ్రీదేవి భూదేవి సమ్మేత

వెంకటేశ్వరుని కళ్యాణం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:శెట్టిపల్లి గ్రామం అడవి కమ్మ పల్లెలో గురువారం శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహెూత్సవం అత్యంత కన్నుల పండుగ జరుపుకున్నారు. ఏడవ వార్షికోత్సవం సందర్భంగా. వేద పండితులమంత్రచరణల మధ్య ఉత్సవ విగ్రహాలకు కళ్యాణ మహెూత్సవ ఘట్టాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు స్వామివారి కల్యాణ మహెూత్సవాన్ని తిలకించేందుకు భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ముత్యాల తలంబ్రాలతో స్వామివారి నుదుట బాసికం కట్టి కళ్యాణ మహెూత్సవ ఘట్టాన్ని అత్యంత వైభవంగా కువైట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా భగీరథ మహర్షి జయంతి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. గురువారం అన్నమయ్య జిల్లా కేంద్రం కలెక్టరేట్లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ఓ సత్యనారాయణలు పూలమాలనేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...సర్వ జీవకోటికి ప్రాణాధారమైన పవిత్ర గంగను దివి నుండి భువికి తీసుకువచ్చిన మహనీయులు అపర భగీరథుడు అన్నారు. భగీరథ మహర్షి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగీరథ మహర్షి ఎంతో పట్టుదల కలిగిన వ్యక్తి అని, ఎన్ని అవాంతరాలు ఎదురైనా దివి నుండి భువికి గంగను లోక కల్యాణం కోసం తెచ్చిన మహానుభావుడన్నారు. ఆయన పట్టుదలకు మారు పేరని, అందుకే ఆయన అపర భగీరథుడుగా పేరొందారన్నారు. పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమైన భగీరథుని ఆదర్శంగా తీసుకొని సమాజం కొరకు సేవ చేయాలన్నారు. కఠోర పరిశ్రమ చేసి దేనినైనా సాధించగలమని భగీరథ నిరూపించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని యువత లక్ష్యాలను సాధించి విజయాలు అందుకోవాలని తెలిపారు. భగీరథ మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ సందప్ప, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, వార్డెన్ ల స్టేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.మనోహర్ రెడ్డి, కలెక్టరేట్ అధికారులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.